నేటి దినపత్రిక సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 21 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

# ఏపికి పట్టిన దరిద్రం సిఎం జగన్

**- ఆ దరిద్రాన్ని వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధం - పులివెందుల టిడిపి అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన దరిద్రం సిఎం జగన్ అని పులివెందుల టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా, రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభకు సంబంధించి ఎక్కడ చూసినా సిద్ధం పేరుతో పోస్టర్లు వెలువడ్డాయి.. మేమడుగుతున్నాం సిఎం జగన్ దేనికి నువ్వు సిద్ధమని ప్రశ్నించారు. ఇంకా ఏమి మిగిలిందని సిద్ధం.. సిద్ధం అంటూ బహిరంగ సభలు మిగతా 2లో

## పేరుకే ప్రభుత్వ స్థలం.. కానరాని బోర్డులు

**-పంట పొలాలు పెట్టిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
**-ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే ..భూమి తీసుకుపోలేదు కదా అంటూ సమాధానాలు**



**అన్నమయ్య మేజర్ న్యూస్:** మండలంలోని వంగిమళ్ళ గ్రామం కల్లే వాండ్లపల్లి సమీపాన ప్రభుత్వ భూమికి సూచిక బోర్డులు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత భూఆక్రమణదారులు పంట పొలాలు పెట్టిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు రెవిన్యూ అధికారులకు గ్రామంలోని రైతులు ఫోన్ ద్వారా తెలిపితే పొలం వద్దకు వచ్చి తూతూ మంత్రంగా చూసి వెళ్తున్నారే తప్ప వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆరోపణలు వస్తున్నాయి ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు కింద పంట పెడుతున్నారని సార్ అని తెలిపినప్పటికీ ఎన్నిసార్లు వెళ్లి చూడాలి అంటూ సమాధానం చెబుతున్నారే తప్ప వారిపై చర్యలు తీసుకోక పోవడంతో నేడు వారు పంట పొలాలు కూడా పెడుతున్నారనివారు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులు చేతిమడుగులు తీసుకుంటూ ఇలాంటి ఆక్రమణదారులను ప్రోత్సహించడంతో మిగతావారు కూడా ఆసరాగా తీసుకుంటూ భూ అక్రమాలకు పాల్పడడం షరా మామూలే అయింది అంటున్నారు. ప్రవీణ్ అధికారులు నాడుపెట్టిన సూచికబోర్డులు నేడు ఏమయ్యాయి అంటూ ఆ గ్రామస్తులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల వద్దకు వెళ్లి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడమా లేక ఆ ప్రభుత్వ స్థలమును సంబంధిత వారికి అప్పజెప్పడం వంటివి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## వైయస్సార్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫాలను

# సద్వినియోగం చేసుకోండి

**-జిల్లాలో 356 మందికి కళ్యాణమస్తు, షాదితోఫా కింద రూ.2కోట్ల 91 లక్షల నగదు అకౌంట్లో జమ**

**- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**అన్నమయ్య, మేజర్ న్యూస్:** పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద అక్టోబర్–డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,132 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.78.53 కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, డిడి సోషల్ వెల్ఫేర్ జాకీర్ హుస్సేన్, వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సందప్ప, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మిగతా 2లో






# వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

**- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి**

**దువ్వూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథ కాలను నిస్వార్థంగా ప్రజలకు చేరవేస్తున్న వలంటీర్ల సేవలు ప్రశంసనీయమని మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల అభివృద్ధి పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో ఎంపీడీవో ఎస్ సుగుణ శ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతిఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇంటి వద్దకే తీసు కెళ్ళి అందించే వలంటీర్ల సేవలను ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీలు ప్రతిపాదించిన వారికే వచ్చేవని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎవరి ప్రమేయం లేకుండానే రేషన్ కార్డు దగ్గర నుండి ప్రభుత్వం ఆందించే ప్రతి సంక్షేమ పథకం అందించే స్వేచ్ఛను వలంటీర్లకు కల్పించడం జరిగిందన్నారు. చివరికి వసేవలను గుర్తించి అందించే సేవామిత్ర, సేవా రత్న, సేవావజ్ర ఎవరి ప్రమేయం లేకుండా ఆన్లైన్ విధానంతోనే వారికి అందజేయడం జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి పాలనలో విద్య, వైద్య, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాక పారిశ్రామిక రంగానికి కూడా ఒక నూతన ఒరవడి తీసుకువచ్చారన్నారు. నాలుగున్న ఏళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని వారు పేర్కొన్నారు. ఇంత మంది పరిపాలనను ప్రజల్లోకితీసుకెళ్ళి వైఎస్ జగన్ మోహన్రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవ సరం అందరిపై ఉన్నారు. మండలంలోని 15 సచివాలయాల పరిధిలో 259 మంది వలంటీర్లువుండగా వీరికి సేవా వజ్ర,సేవారత్న, సేవామిత్రాలు ప్రకటించారు. ఇడమడక సచివాలయంలోని వాలంటర్ వెన్నపూస నాగిరెడ్డి దువ్వూరు2 సచివాలయంలోని వై.ప్రసాద్ లకు 45 వేలు నగదు అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే 5 సచివాలయం పరిధిలోని 5 మందిని ఘనంగా సత్కరించారు. వీరికి ఒక్కొక్కరికి 30 వేలు నగదు బహుమతిని అందజేశారు. మిగిలిన 252 మిగతా 2లో



# నెల నెల నివేదికలు ఇవ్వండి

**-మదనపల్లెలోని ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు, స్కాన్ కేంద్రాలకు డిఐఓ ఆదేశం**

**మదనపల్లి, మేజర్ న్యూస్ :** మదనపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, ల్యాబ్స్, డయాగ్నోస్టిక్స్ కేంద్రాల సిబ్బంది రోజువారీ,నెలవారీ నివేదికలు ప్రభుత్వానికి ఇవ్వాలని అన్నమయ్య జిల్లా పి.సి.పి.ఎన్ డి.టి.నోడల్ అధికారి, డి.ఐ.ఓ డాక్టర్ ఉషశ్రీ అన్నారు. మిగతా 2లో



## ముఖ్యమంత్రి కలలకే గండి కొడుతున్న అంగన్వాడీ టీచర్



**వీరాపునాయునిపల్లి మేజర్ న్యూస్:** వీరాపునాయునిపల్లి మండలం తలపనూరు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలువుండరు అటెండన్స్ వేసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలలకు అంగన్వాడి టీచర్ గండి కొట్టడం జరుగుతుంది. ఇక్కడ ఆయనే టీచర్ పెద పిల్లలకి, గర్భవతులకు ఇవ్వాల్సిన పోషక అహరం వండీ పెట్టె ప్రసక్తే లేదు, టీచర్ ఉంటున్న ఇంటి ముందు వున్న రేకుల షెడ్ లోనే అంగన్వాడీ సెంటర్, దానికి నెలకు 1000అద్దె, పిల్లలే లేని సెంటరికి వస్తున్న సరుకులు పాలు ఎక్కడికి మాయం. ఒకపక్క అవినీతి లేని రాష్ట్రాన్నీ నిర్మాస్తా అంటున్న ముఖ్యమంత్రి కి వీరప్ప నాయన పల్లి మండలంలోనే ఇలాంటి విధానాల అంటున్న గ్రామ ప్రజలు, పేద పిల్లల విషయంలో రాజీపడే దే లేదంటున్న రాష్ట్ర ప్రభుత్వం. టీచర్ గంగిరెడ్డి, రామాలక్షుమ్మ పైన అధికారులు ఎలాంటి చెర్యలు తీసుకోక పోవడంపట్ల అధికార పార్టీ కి చెందినవారే కావడం కారణమా? తలపనూరు అంగన్వాడీ సెంటర్ పైన జిల్లా కలెక్టర్ శ్రద్ద చూపించి తగిన చెర్యలు తీసుకోవలసింది గ్రామ ప్రజల వేడుకోవడం జరుగుతుంది.

## గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజర్‌కి రైల్వే సమస్యలు మీద వినతి పత్రం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజర్ వినీత్ సింగ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పలు రైల్వే సమస్యలు మీద వినతి పత్రం సమర్పించిన గుంతకల్ రైల్వే డివిజన్ మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిశారు. తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లడుతూ రైల్వేస్టాపేజెస్ మీద నంద్యాల రేణిగుంట డేము ట్రైన్ పుల్లంపేట శెట్టిగుంట స్టాప్ఇంగ్ ఇవ్వమని మరియు రెడ్డిపల్లె రైల్వే స్టేషన్‌లా డేమొ ఇంటర్సిటి అరక్కొనం స్టాపింగ్ కావాలని మరియు రాజంపేట రైల్వేకోడూరు రైల్వే స్టేషన్‌లా చెన్నై ముంబై చెన్నై సూపర్ ఫాస్ట్ మరియు హరిప్రియ ఎక్స్ప్రెస్ స్టాపింగ్ కావాలని మరియు నందలూరు ఒబులవారిపల్లె రైల్వే స్టేషన్‌లో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ స్టాప్పింగ్ కావాలని మరియు ఉత్తర ప్రదేశ్‌లో ఉన్న అయోధ్యరామ మందిరం పోవడానికి ప్రత్యేకరైలు ఏర్పాటుచేయాలని రేణిగుంట మరియు రైల్వకోడూరు రాజంపేట కడప రాయలసీమ మీదుగా పలు రైల్వే స్టేషన్లు స్టాపింగ్ ఇస్తు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని రైల్వే డివిజనల్ మేనేజర్ వినిత్ సింగ్ దృష్టికి గుంతకల్ రైల్వే డివిజన్ మెంబర్ తల్లేం భరత్ కుమార్ రెడ్డి అర్జి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.

## వెన్నుముక దెబ్బతిని మంచాలపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం

**రాయచోటి,మేజర్ న్యూస్:** పట్టణంలోని బోస్ నగర్ లో నివాసమున్న చాంద్ భాషా గత రెండు సంవత్సరాల క్రితం వెన్నుముక విరగడంతో పూర్తిగా మంచానికి పరిమితం అయిన ఆ వ్యక్తి గురించి విషయం తెలుసుకుని స్పందించి అన్నమయ్య జిల్లా డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ మంగళవారం చాన్ బాష ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆడిటర్ మన్సూర్ మాట్లాడుతూ చాంద్ భాషకు నాణ్యమైన వైద్యం అవసరం, మెరుగైన చికిత్స కోసం ఒక మంచి ఆసుపత్రికి పంపిస్తాని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో చాంద్ భాషా కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు దర్బార్ భాష జిల్లా మైనార్టీ సెక్రెటరీ యహియా బాషా తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు ఎన్నికలకు సిద్ధం కావాలి : ఎంపీపీ

**వీరబల్లి, మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రతి వాలంటరు సిద్ధం కావాలని వీరబల్లి మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన వంగిమల్ల పంచాయితీలో వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసే వాలంటీర్లు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారదులుగా బాధ్యతలు నిర్వహించడం జరుగుతున్నది. జగనన్న వాలంటీర్ల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన వెంట నడవాలని చెప్పారు రాబోయే ఎన్నికల్లో ప్రతి వాలంటీరు ఒక సైనికుడిగా పోరాడాలని అదేవిధంగా జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు తెలిపి వారి ద్వారా తిరిగి జగనన్నకు ఓట్లు వేయించాలని ఆయన చెప్పారు. అనంతరం వాలంటీర్లను దుశ్యాలవాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరస్వతమ్మ ఎంపీడీవో రామచంద్రారెడ్డి స్థానిక వైసిపి నాయకులు జయ చంద్రారెడ్డి, సురేంద్ర రెడ్డి కృష్ణారెడ్డి, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.



# పాత పెన్షన్ విధానాన్ని మేనిఫెస్టోలో చేర్చండి

### -టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షునికి యుటిఎఫ్ వినతి



**కడప సిటీ మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించబోయే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనే హామీని మేనిఫెస్టోలో చేర్చే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టిడిపి కడప జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి ని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ కోరింది. మంగళవారం సాయంత్రం ద్వారకా నగర్ లోని ఆయన స్వగృహమందు శ్రీనివాస్ రెడ్డిని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించబోయే మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించాలని వారు కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇస్తుందో వారికే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ "ఓట్ ఫర్ ఓపిఎస్" అనే నినాదం ద్వారా మద్దతు పలుకుతామని తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకత్వం దృష్టికి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువెళ్లి మేనిఫెస్టోలో చేర్చే విధంగా చొరవ చూపాలని ఆర్.శ్రీనివాసరెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు చేసిన వినతికి ఆయన స్పందిస్తూ ఖచ్చితంగా ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం టిడిపి పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు గోపీనాథ్, అబ్దుల్ ఘనీ, వెంకటరమణ, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

**(మొదటి పేజీ తరువాయి)** మందికి సేవామిత్ర కింద15 వేల రూపాయలు అందజేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. దువ్వూరు మండలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి సేవ చేసే భాగ్యం దేశంలో ఎక్కడా లేదని, వలంటీర్ వ్యవస్థ ద్వారా అలాంటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నిజంగా ధన్యులు అని రఘురామిరెడ్డి పేర్కొ న్నారు. సోమవారం స్థానిక సభాభవనంలో 'వలం టీర్లకు వందనం' కార్యక్రమంలో మాట్లా డారు. వలంటీర్ ప్రతినెల 1న తెల్లవారకముందే వయోవృద్ధుల ఇంటిముందువెళ్లి వారికి పెన్సన్ ఇవ్వడం, రోగాలతో ఎక్కడో ఆసుపత్రుల్లో ఉన్నవారి వద్దకువెళ్లి పెన్సన్ ఇవ్వడం నిజంగా గొప్ప సేవ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ,ఈఓపిఆర్‌డి శివప్రసాద్, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి,దువ్వూరు సర్పంచ్ దండు చెన్నరాయుడు,వైకాపా మండల కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా, ఉప మండల అధ్యక్షురాలు రహమ్మ తునిషా,మాదం ప్రభావతి, ఎంపీటీసీ సభ్యులుఇరగంరెడ్డి స్వర్ణ ఓబులమ్మ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జమ్మలమడుగు డివిజన్ మెంబర్ జెస్టాది రవికుమార్, వైకాపా నాయకులు సంఘన హరినాథ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనువాసులరెడ్డి, కోగటం వీరారెడ్డి,సానేపల్లె కిరణ్ కుమార్ రెడ్డి,మెర్వా విజయ్ కుమార్, యెమిరెడ్డి చంద్రఓబులరెడ్డి,చింతకుంట సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచ్ లు,పార్టీ కార్యకర్తలు, నాయకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోండి

**(మొదటి పేజీ తరువాయి)** మాట్లాడుతూ... పేద కుటుంబాల తల్లిదండ్రులకు వారి పిల్లల పెళ్లిళ్లు ఆర్థిక భారం కాకూడదని, వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదితోఫా పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాలు కేవలం ఆర్థిక సాయం కోసం మాత్రమే కాకుండా ఆడపిల్లలకు చదువు యొక్క విలువను కుటుంబాలకు తెలియజేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాలోని 356 మంది అర్హులకు సంబంధించి రూ. 2,91,15,000 రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

## ఏపికి పట్టిన దరిద్రం సిఎం జగన్

**(మొదటి పేజీ తరువాయి)** నిర్వహిస్తున్నావని నిలదీశారు. రాష్ట్రంలోని ప్రజావేదికలు కుల్చేందుకు సిద్ధమా!, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లేకుండా చేశావని..ఇంకా అమరావతిని, పోలవరం ప్రాజెక్టు నాశనం చేసేందుకు సిద్ధమా! అని మండిపడ్డారు. అలాగే గతంలో రైతులకు ఇన్సూరెన్స్, డ్రిప్ పరికరాలు అందేవని.. ఇప్పుడు ఏ ఒక్కటి రావడం లేదని.. అవేవి రాకుండా రైతులను నాశనం చేసేందుకు సిద్ధమా అంటూ సిఎం జగన్ పై తీవ్రంగా ధ్వజమెత్తారు. అలాగే నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలు లివర్ వ్యాధుల బారిన పడుతున్నారని.. అందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని లోటస్ పాండ్ కు పంపిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్టి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, ఎస్పి జయచంద్రారెడ్డి, రామగంగిరెడ్డి, రమేష్, రవి కుమార్, వీరభద్ర, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, షరీఫ్, వేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెల నెల నివేదికలు ఇవ్వండి

**(మొదటి పేజీ తరువాయి)** మంగళవారం మదనపల్లె జిల్లా ఆస్పత్రిలోని డి.ఈ.ఐ.సి.హాల్‌లో మదనపల్లె డివిజన్ పరిధిలోని ప్రయివేటు ఆస్పత్రులు,స్కాన్ సెంటర్స్ యొక్క వైద్యులు ల్యాబ్స్, డియాగ్నోస్టిక్స్ సిబ్బందికి వారు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన నివేధికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఐ.ఓ డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ ఏ.పి.ఏ. పి.ఎమ్.సి.ఈ 2002 చట్టం ,పి.సి.పి.ఎన్. డి.టి.చట్టం 1994 ప్రకారం ప్రయివేటు ఆస్పత్రులు, స్కాన్ సెంటర్స్, ల్యాబ్స్, డియాగ్నోస్టిక్స్ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని నడుపుకోవాలని లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు త్రాగునీరు, రోగులు వేచియుండు హాల్,మరుగుదొడ్లు, వార్డులు, ఫైర్ సేఫ్టీ,లిఫ్ట్,ర్యాంప్,పార్కింగ్ ప్రదేశం వంటివి తప్పక నిర్వహించాలని ఆదేశించారు. రోగులకు అందించు చికిత్సలకు బిల్లులు ఇవ్వాలి,వారు అందించు చికిత్స లకు చేయు ఛార్జి లు అనగా ధరల పట్టికను రెసిప్షన్ లో ప్రజలకు కనపడే విదంగా ఉంచాలన్నారు. డిప్యూటీ డెమో దేవశిరోమని మాట్లాడుతూ ,స్కాన్ సెంటర్స్ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం యొక్క పోస్టర్స్, బ్యానర్లు కనపడేలా అంటించాలి,ఆరోగ్యశ్రీ అనుమతి పొందిన ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ లో లభించే సేవలపై ఉన్న పోస్టర్లు ప్రజలకు కనపడేలా ఉంచాలి. మదనపల్లె డివిజన్ డిప్యూటీ డి.ఎమ్. హెచ్.ఓ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ప్రయివేటు ఆస్పత్రి,ల్యాబ్, స్కాన్ సెంటర్ తప్పకరిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డి.ఎస్.ఒ.కరీముల్లా మాట్లాడుతూ రోజు వారీ ఆస్పత్రిలో ఓ.పి.వివరాలు, ఐ. పి.వివరాలు, కాన్పులు, అబర్షన్స్ ,సిజేరియన్ ప్రసవాలు,మాతా శిశు సంరక్షణ సేవలు ,కుటుంబ నియంత్రణ పద్ధతులు, ల్యాబ్ టెస్ట్ లు,జనన,మరణాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా అంటువ్యాధుల పర్యవేక్షకులు వెంకటేష్ మాట్లాడుతూ నమోదు అవుచున్న అంటువ్యాధులు అనగా వైరల్ జ్వరాలు, టిబి,కామెర్లు,అతిసార వంటి వాటి వివరాలు ఐ. హెచ్.ఐ. పి.పోర్టల్ ,ఆప్ లో అప్లోడ్ చేయాలని అసంక్రమిత వ్యాధుల వివరాలు అనగా షుగర్,బి.పి,పెరలసిస్,థైరాయిడ్ ,గుండెజబ్బు, పక్షవాతం వంటి వ్యాధుల వివరాలు రోజువారీ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. స్కాన్ నిర్వహించిన గర్భవతుల వివరాలు పి.సి.పి.ఎన్. డి.టి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మరియు పై వివరాలు అన్నిటికి ఫిసికల్ కేస్ షీట్లు ఫైల్ చేయాలని ఆన్లైన్ లో పొందుపరచే రిపోర్టు అన్నియు హార్డ్ కాపీలు నిల్వ ఉంచాలని తెలిపారు. ఇప్పటికే పి.హెచ్.సి లు మరియు యు.పి.హెచ్.సి ల ద్వారా వారి పరిధిలోని ఆస్పత్రుల,ల్యాబ్స్, స్కాన్ సెంటర్స్ వివరాలు సేకరించామని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి ఇప్పటికే తాకీదులు ఇచ్చామని వారు నిర్ధేశించిన గడువు లోపు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం తో పాటు ఆన్లైన్ లో కూడా అప్లై చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఓ.పి లో నమోదు అయ్యే జ్వరాల వివరాలు రోజువారీ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. నెల,నెలా ప్రయివేటు ఆస్పత్రుల రెపోర్టులు పర్యవేక్షణ కు గాను డివిజన్ స్థాయిలో కమిటీలు వేస్తున్నామని వారు చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి రిపోర్టు ఉన్నతాధికారులకు అందచేస్తారని తెలిపారు. ఎన్.జి.ఓ.నిర్వాహకులు లలిత,మదనపల్లె డివిజన్ పరిధిలోని ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు, స్కాన్ సెంటర్,ల్యాబ్, డియాగ్నోస్టిక్స్ నిర్వాహకులు హెల్త్ ఎడ్యుకేటర్స్ మహమ్మద్ రఫీ,రాజగోపాల్, ఉష,సిబ్బంది అమర,గోపాల్ పాల్గొన్నారు.

# కులగణన సర్వే వేగవంతం చేయండి

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం లో జిల్లా ఓటగా అధికారుల ఆదేశాలు మేరకు 100% కుల గణన వేగవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు లతో కుల గణన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 21 పంచాయతీల వారీగా కులగణన సర్వే వివరాలను అధికారుల నుండి తెలుసుకొని కుల గణన వేగవంతం చేసి వందశాతం పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కులగననలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరిస్తారని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఏవో ఆనంద్ కుమార్, కార్యదర్శి నరసింహులు, మండలంలోని కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు

**- విధ్యార్థులు అలరించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు**

**- ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలి**




**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ముబీనా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, సిఐ చాంద్ బాషా, ఎంఇఓలు జాఫర్ సాదీక్, స్టాలిన్ ఐజాక్, ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హాజరై విధ్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం విధ్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచాలని, ప్రతిరోజూ ఏదోక కొంత సమయం కేటాయించాలని తలిదండ్రులకు సూచించారు. చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని అందుకు తగిన విధంగా విధ్యార్థులు తమ ప్రతిభను కనబరచాలని, చదువుతో పాటు క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని, క్రీడల్లో మక్కువ చూపి..పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు, స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులురెడ్డి, డాక్టర్ అన్వరుల్ హాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ రెడ్డి నగర్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో సోమల వారి పల్లె పంచాయతీ ఇసుక దిన్నెలు ఈశ్వర్ రెడ్డి నగర్‌లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి సతిమణిమౌనిక,అక్క హరిత ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బెజవాడ అమ్మని, కిరణ్, రామచంద్రారెడ్డి, నందం లక్ష్మీదేవి,ఏరువా హనుమంత్ రెడ్డి,మాజీ సీతారాం రెడ్డి,భరత్ రెడ్డి,పూల ఖాజా,బెజవాడ సుబ్రహ్మణం,పెన్నా నగర్ మజీద్, రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి ,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,ముదిరెడ్డి పద్మనాభ రెడ్డి,మాజీ కులూరు సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, రాజుపాలెం కిరణ్ కుమార్ రెడ్డి,టి యన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు , 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్ పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ,40 పటాన్ కాలేజ్ ఛత్రిగడ్డ భాష,అంగడి శ్రీనివాసుల రెడ్డి,ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, నంగునూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి,బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం : సర్పంచ్ సహదేవరెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమానికి రోగులు విస్తృతంగా పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు. ఉదయం ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సహదేవరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. డాక్టర్ ఆశాలత బృందం రోగులకు వైద్య సేవలు అందించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని, వ్యక్తిగత శుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు తీసుకోవాలని సూచించారు. వైద్య బృందం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరుపేదల పాలిట ఓ వరమని రూపాయి ఖర్చు లేకుండా మీ ఇంటి వద్దనే వైద్యం అందించడంతోపాటు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, కార్యదర్శి నరసింహులు, ఫార్మసిస్ట్ వేమారెడ్డి వైద్య బృందం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమృతనగర్‌లో దాదాపు 250 మంది వైసిపిలోకి చేరిక

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్ కు చెందిన టిడిపి నాయకులు పెట్లు సుబ్బయ్య దాదాపు 250 కుటుంబాలతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పారు. ముందుగా ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ అమృతనగర్‌కు చెందిన పేట్లు సుబ్బయ్య బలమైన వర్గంతో టిడిపి నుండి వైసీపీలోచేరడం శుభపరిణామ మన్నారు. ముందుగా కొత్తపల్లి పంచాయతీ నుండి సురేంద్ర నాథ్ రెడ్డి పార్టీలో చేరడం, ప్రస్తుతం సుబ్బయ్య పార్టీలో చేరడంతో ఎమ్మెల్యే రాచమల్లు కు దొరసాని పల్లె, రామేశ్వరం, సోములవారిపల్లె పంచాయతీల లాగా కొత్తపల్లి పంచాయతీ కూడా బలమైన పంచాయతీగా మారిందని వివరించారు. పార్టీలోచేరిన పెట్లు సుబ్బయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలోనే అమృతనగర్ అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలని పార్టీలో చేరామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అమృతనగర్ అభివృద్ధి జరిగిందని గుర్తించి పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. రావాల్సిన మౌలిక సదుపాయాలు, కాలువలు, రోడ్లు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన



సంక్షేమం, అభివృద్ధి చూసి తనకు రెండు సార్లు ఇచ్చిన దాని కన్నా అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, కౌన్సిలర్ వరికకూటి ఓబుల్ రెడ్డి, జిల్లా జెసిఎస్ కో–ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, లారీ ఓనర్ అసోసియేషన్ సెక్రెటరీ సురేంద్ర నాథ్ రెడ్డి(సూరి), పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, పూసల సంఘం డైరెక్టర్ వెంకటరమణ, నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, దేవాంగ సంక్షేమ సంఘం డైరెక్టర్ రాగ నరసింహులు, ఎంపీటీసీ శ్రీనివాసులు, పేరం బ్రహ్మానంద రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు మోష, లక్ష్మీనారాయణ రెడ్డి, చికెన్ బాష మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు పుట్టినిల్లు కడప జిల్లా

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష పుట్టినిల్లు కడప జిల్లా అని ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య చెప్పారు. ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని అధికార భాష సంఘం సభ్యులు వెంకటయ్య కడప జిల్లా మండలంలో పెద్దనపాడు శాసనాలను సందర్శించారు. వేమన, పోతులూరి వీరబ్రహ్మం, తాళ్లపాక అన్నమాచార్యులు ప్రజల భాషలోనూ వచనంలోనూ రచనలు చేసి ఆకాశంలో విహరిస్తున్న తెలుగు సాహిత్యాన్ని నేలకు దింపి ప్రజల మధ్య నడిపించారు . అందుకు ప్రధాన కారణం వారు తమ రచనలు ప్రజల భాషలో రాయడమే. వచన శాసనాలు, ప్రజల సాహిత్యం వర్ధిల్లు నేలగా కడప ఘనతను పొందింది. తెలుగు భాష అభ్యున్నతికి ,అభివృద్ధికి ఎంతో మంది ముఖ్యమంత్రులు కృషి చేశారు. కొనసాగుతూ మాధ్యమాన్ని ఆంగ్లంలో ప్రవేశపెట్టినప్పటికీ పాఠ్యపుస్తకాలు ఆంగ్లంలోనూ, తెలుగులోనూ ప్రచురింపజేసి భాష ఉన్నతికి తెలుగు భాష ప్రాచీరానికి దోహదపడుతున్నారన్నారు. తొలి తొలి శాసనతో పాటు తొలి వచన రచనతో కూడుకున్న శాసనాలు కూడా కడపలోని లభ్యం కావడం మరో విశేషం కలమల శాసనం క్రీస్తుశకం 575 ప్రాంతానికి చెందినది. దీనిని ఎరుకల్ ముత్తు రాజు అనే బిరుదు కలిగిన చోళరాజు ధనుంజయుడు వేయించాడు. ఈయనకు అలాగే ఇదే కాలానికి చెందిన శాసనంగా పెద్దనపాడు శాసనం కూడా లభ్యమవుతుంది. ఇదే దారిలో క్రీస్తు శకం 725 ప్రాంతంలో వేయించిన దాన శాసనంగా చెప్పుకుంటున్న మాలపాడు శాసనానికి అదే గౌరవం దక్కింది. పెద్దనపాడు శాసనం, కలమల్ల శాసనం ప్రస్తుతం భౌతికంగా లభ్యమవుతున్నప్పటికీ మాలెపాడు



శాసనం లభ్యం కావడం లేదు. స్థానికంగా ఉన్న ప్రజలకు శాసనాలపై సరైన అవగాహన లేకుండా పోవడం శాసనాల ప్రాధాన్యత తెలియకపోవడం వల్ల మాలేపాడు శాసనం కనుమరుగయింది. ఈ సందర్భంగా అధికార సంఘం రాష్ట్ర సభ్యులు మాట్లాడుతూ త్వరలో కలమల్ల , మాలెపాడు, పెద్దన పాడు గ్రామాలలో శాసనలపై అవగాహన కల్పిస్తామన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో త్వరలోనే శాసనాలు తాళపత్రాలపై ఒక జాతీయ సదస్సును కూడా నిర్వహిస్తామన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని శాసనాలను జ్ఞాపకం చేసుకోవడం వాటిని ప్రత్యక్షంగా దగ్గరికి వెళ్లి సందర్శించడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భాషాభిమాలు పాల్గొన్నారు.

# రాజీనామాలకు సిద్ధం

**-టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్**

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డికి రాయచోటి నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ జాప్యం తగదని ఆయనకు టికెట్ ప్రకటించకుంటే రాజీనామాలకు సిద్ధమని మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లిలో మంగళవారం రమేష్ కుమార్ రెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రమేష్ కుమార్ రెడ్డి పార్టీని ముందుండి నడిపించారని వైసిపి ప్రభుత్వ అరాచకాలు ఎదుర్కొంటూ కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ ఆదేశించిన భవిష్యత్తు గ్యారంటీ,బాదుడే బాదుడు,అక్రమ అరెస్టులు నిరసన కార్యక్రమం,సభ్యత్వ నమోదు కార్యక్రమాలు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారని ఈరోజు రమేష్ కుమార్ రెడ్డికి పార్టీ టికెట్ ప్రకటించలేదు అని అవేదన వ్యక్తం చేశారు. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని మేము మా కార్యకర్తలు కుతూహలంగా ఉన్నారని కొందరు పనిగట్టుకుని మా నాయకుడు రమేష్ కుమార్ రెడ్డి పనిచేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు అన్నారు.వెంటనే మా నాయకుడు రమేష్ కుమార్ రెడ్డికి టీడీపీ అధిష్టానం తొందరగా నిర్ణయం తీసుకొని టికెట్ రమేష్ రెడ్డి కి ప్రకటించాలని,లేని పక్షంలో రమేష్ రెడ్డికి మద్దతుగా తాము చేసిన రాజీనామాలు ఆమోదించాలని కోరుతున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గొర్ల మోహన్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు రెడ్డెప్పగారి నాగేంద్ర రెడ్డి, టిడిపి మాజీ ఎంపీపీ తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి, శంకారపు జయరామ యూనిట్ ఇన్చార్జులు అజంతుల్లా, వేమిరెడ్డి,రవిరెడ్డి,బడుగు వాసుదేవుడు, వెంకటరామరాజు, ఎం.లక్ష్మీనారాయణ,లు తమ పదవులకు రాజీనామాలు చేసి పంపినట్లు పత్రికా సమావేశంలో తెలియజేశారు.



## బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక మునిసిపల్ పరిధిలో శ్రీనివాస నగర్ లో 14వ వార్డ్ నోకియా కేర్ వద్ద నుండి నుండి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి రాష్ట్ర నాయకులు సి.యం. సురేష్ నాయుడు వార్డు లో పర్యటన చేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి వి.యస్ ముక్తియర్ ,ఈ.వి.సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు 10వ వార్డ్ ఇంచార్జి బీసీ నాయకులు,,షబ్బీర్ 13 ఇంచార్జి వార్డ్ ,మస్తాన్ గోలే 14 వార్డ్ ఇంచార్జి ఖలీల్ భాష 23,24,వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంక్ డైరెక్టర్), ఖాదర్ వలి 25 వార్డ్ ఇంచార్జి జన సేన వంశీ టపా ఘోసే లాజం,టపా మహబూబ్, బీటెక్ బాషా,చెన్నయ్య, బషీర్,రసూల్, దాదా పీర్,మైను, దస్తగిరి,టీడీపీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదు స్థలాన్ని జామియా మసీదు కమిటీకి స్వాధీన పరచాలి



**రాయచోటి, మేజర్ న్యూస్:** జామియా మసీదు స్థలం కోసం నిరాహార దీక్ష చేసే యోచనలో ముస్లిం మైనార్టీ పెద్దలు ఉన్నారని సివిల్ రైట్స్ యాక్టీవ్స్, జామియా మసీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ హుసైని అన్నారు. మంగళవారం తన ఇంటిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ జామియా మసీదు స్థలాన్ని స్వాధీన పరుస్తామని అధికార ప్రభుత్వం, గత ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం చేశారని ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదని మాట ఇచ్చి మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం కోసం రాజకీయ పార్టీ నాయకులు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారని అధికారం ఏర్పడిన తర్వాత జామియా స్థలము ఊసే లేకుండా పోతుందని స్థానిక నాయకుల పై మండిపడ్డారు. రాయచోటి సబ్ డివిజన్ అయిన తర్వాత జామియా మసీదు స్థలం 5 ఎకరాల 50 సెంట్లు ప్రభుత్వ కళాశాల నుండి బదిలీ తర్వాత ఆ స్థలం కొలతలు వేసి స్వాధీన పరుస్తామని చెప్పి మాటలకే పరిమితం చేశారని మండిపడ్డారు. అధికార ప్రభుత్వం జామియా మసీదు స్థలాన్ని అప్పగించేంతవరకు నిరాహార దీక్షను చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు ఆయన చెప్పారు.మీ వల్ల చేతకాకపోతే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా మైనార్టీ నాయకులకు నిలబెట్టి సత్తా చాటుతామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు తాలిబ్, సయ్యద్ ఉస్మాన్, ఖదీర్, చాలక్ అమీర్, మాజీ కౌన్సిలర్ ఖాదర్ మోయుద్దిన్, అన్వర్, హసన్, షంషీర్, మహబూబ్ బాషా, వేంపల్లి షఫీమైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం...మన చేతుల్లోనే

### -మున్సిపల్ చైర్ పర్సన్ వి శివమ్మ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మన ఆరోగ్యము.. మన చేతుల్లోనే ఉంటుంది.చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా 80 శాతం అంటువ్యాధులు ప్రాణాంతక వ్యాధులు దూరం అవుతాయని చేతులశుభ్రతతో మెరుగైన ఆరోగ్యము లభిస్తుందని మునిసిపల్ చైర్ పర్సన్శివమ్మ అన్నారు. మంగళవారము మున్సిపల్ కార్యాలయ మాస్టర్ పాయింట్ ఆవరణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ స్టేషన్ను చైర్పర్సన్ శివమ్మ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆయన మాట్లాడుతున్న కరోనాకాలంలో చేతుల పరిశుభ్రతపై అందరికీ అవగాహన వచ్చిందన్నారు.అయితే అలాంటి ఆపత్కాలంలోనే కాదు ఎల్లవేళలా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యానికి మంచిదన్నారు. ముఖ్యంగా చిన్నారులకు చేతుల శుభ్రత పై అవగాహన పెంచితే చాలావరకు రోగాలు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. రోజు చేతులు మారే కరెన్సీ తో పాటు ప్రతి చోట చేతులు పెట్టడం ద్వారా మనకు క్రిములు రూపంలోనే వ్యాధులు సోకే ప్రమాదము ఉందన్నారు.వివిధ రకాల రోగాలు ఉన్నవారి నుంచి రోగకారక క్రిములు మన చేతికి వస్తున్నందున అవి మన శరీరంలోకి వెళ్లే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మున్సిపాలిటీకి వివిధ పనుల మీద వివిధ రకాల ప్రజలు వస్తుంటారని వారందరికీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెప్మా ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ ను ఏర్పాటు చేయడము అభినందనీయమన్నారు. కార్యాలయంలో మెప్మా అధికారి ఎల్ గంగులయ్య సిఓ రసలమ్మ ఎస్ఎల్ఎఫ్ఆర్పిలు టిఎల్ఎఫ్ఆర్పిఓబీలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లె జిల్లా సాధనకై కదం తొక్కిన బహుజన సేన

### - పట్టణంలో ప్రధాన కూడళ్ల గుండా భారీ ర్యాలీ
### - సంఘీభావం తెలిపిన వివిధ పార్టీలు,ప్రజా సంఘాలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజల దశాబ్దాల కల అయిన మదనపల్లె జిల్లా సాధన కోసం కలిసి వచ్చిన వివిధ వర్గాల ప్రజలు,వివిధ రాజకీయ పక్షాల నాయకులు,ప్రజా సంఘాలు,కార్మిక సంఘాలతో పట్టణం పురవీధుల్లో జిల్లా సాధన ర్యాలీ దిగ్విజయంగా సాగింది.మదనపల్లె జిల్లా కోసం బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ మదనపల్లె టౌన్ ఎస్టేట్ నుండి ప్రారంభమై గొల్లపల్లి రింగ్ రోడ్డు,ఎస్.బి.ఐ కాలనీ,రామారావు కాలనీ,నీరుగుట్టువారిపల్లి,ఎన్టీఆర్ సర్కిల్,అనిబిసెంట్ సర్కిల్, బెంగుళూరు బస్టాండు,టౌన్ బ్యాంక్ సర్కిల్,సిటిఎం రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది.ద్విచక్ర వాహనాల్లో వివిధ పార్టీల నాయకులు కలసి వచ్చారు.ఆటో కార్మికులు,ట్రాక్టర్ యజమానులు మద్దతు పలికారు.ర్యాలీ ద్వారా మదనపల్లె జిల్లా ఆకాంక్షను బలంగా వినిపించారు.మదనపల్లె జిల్లా కోసం బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ జెండా ఊపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ప్రారంభించారు.తెలుగుదేశం - జనసేన కూటమి అధికారంలోకి రాగానే మదనపల్లెను జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని అర్థం చేశారు.ఇప్పటికే మదనపల్లె మినీ మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,యువగళం పాదయాత్ర సందర్భంగా టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.జనసేన నేతలు గంగారపు రాందాస్ చౌదరి,శ్రీరామ రామాంజనేయులు మదనపల్లె జిల్లా సమరభేరి ర్యాలీకి



మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు.మదనపల్లి జనసేన యువనాయకులు శ్రీరామ హరిహరన్,మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయుని జగదీష్ బాబు,నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు దారం అనిత,టిడిపి యువ నాయకులు దొమ్మలపాటి యశస్విరాజ్,చాణుక్య తేజల పర్యవేక్షణలో సాగిన ఈ యువత ద్విచక్ర వాహన ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకుంది.జనసేన - టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అవ్వగానే ఖచ్చితంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మదనపల్లిను జిల్లాగా ప్రకటించడం ఖాయమని జనసేన నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు పునీత్ కుమార్,కొండుపల్లి ఆనంద్,రూపక్ నాయక్,జనసేన నాయకులు జంగాల శివరాం,అడపా సురేంద్ర,మైనార్టీ నాయకులు సయ్యద్ పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## జగన్ పాలనలో పట్టణాలే కాదు గ్రామాలలో అభివృద్ధి శూన్యం

### -మాజీ నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** బాబుషురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 68వరోజు నంగనూరుపల్లె నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నాయకులు నంద్యాల కొండారెడ్డి, పాల్గొన్నారు. తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, యువనాయకులు బచ్చల వీరప్రతాప్ స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసి పార్వతమ్మ వంశీ మునిస్వామినాయుడు డీలర్ గురప్ప టీ గురప్ప చెల్లుబోయిన రామకృష్ణ బత్తల బాబు మల్లిఖార్జున రామకృష్ణ కదిరేపల్లి గంగన్న బైరాగాని రవి గురుమోహన్ చితారి వెంకటసుబ్బయ్య మేకల దస్తగిరి నాగార్జున వెంకటసుబ్బయ్య చావాలి ప్రతాప్ గంగయ్య కృష్టపాటి మెచ్చేన్ద్రనాథ్ మోహన్ నాయుడు బత్తల రామచంద్రుడు రాజకుంట మునికుమార్ బాలన్న చౌరి పెద్దపుల్లన్న చాపాడు సుబ్బారాయుడు బైరాగాని తిలక్ మనోహర్ తరుణ్ మేకల శివ భాస్కర్ నరేంద్ర డిష్ వెంకటసుబ్బయ్య చౌడయ్య ఆదినారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంట శాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు చెల్లుబోయిన రామకృష్ణ నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానంద కాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి



భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు గూడామల్లి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు మద్దిలేటి రాజుపాలెం సంజీవరెడ్డి ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి హనుమంతరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ చౌటపల్లె కన్నయ్య నారే ప్రతాప్ వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వీరుడు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ సొద్దలదిన్నె దస్తగిరి ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా దేవరింటి కుమార్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దేవరింటి కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శివప్రసాద్ నాయుడు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవరింటి కుమార్ మాట్లాడుతూ మండలంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.బీసీల హక్కుల పరిరక్షణ కొరకు బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేస్తామన్నారు.అదేవిధంగా వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీసీలకు తగినన్ని ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా దేవరింటి కుమారుని బీసీ,ఇతర సంఘాల నాయకులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తంబళ్ళపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బిక్కా మధుకర్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ సమీవుల్లా, శివానంద,మాజీ ఎంపీటీసీ సిద్దప్ప నాయుడు,రవి యాదవ్,శ్రీనాథ్ నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# సూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ పంపిణీ

### అవ్వ- తాతల కళ్ళల్లో ఆనందం - వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి - మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఒకటో తారీకు ఉదయం సూర్యుడు ఉదయించక ముందే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతలకు అందిస్తున్న టువంటి పెన్షన్లు పంపిణీ చేస్తున్నటువంటి వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్‌లు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో భాగంగా ముందుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనం కార్యక్రమాన్ని చేపట్టి అనంతరంముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వైయస్ మనోహర్ రెడ్డి వరప్రసాద్, కమిషనర్ రమణారెడ్డి, వాలంటీర్ల చేతుల మీదుగా పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడి కాపులు పడుతూ ఎన్నో అవస్థలు పడే వారిని, వాటన్నిటిని అవినీతికి చోటు చేసుకోకుండా, వైకాపా ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చిసంక్షేమ పథకాలు అర్హత కలిగిన లబ్ధిదారులకు సచివాలయ వాలంటీర్ల ద్వారానేరుగావారిఇంటివద్దకే వస్తున్నా యని, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినసచివాలయాలు,వాలంటరీ వ్యవస్థ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడం జరిగిందని, వాలంటరీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఎక్కడే గాని అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు సంక్షేమ ఫలాలు,ధ్రువీకిరణ పత్రాలు వివిధ రకాలుగా సేవలు వాలంటరీ ద్వారానే సేవలు అందించడం జరుగుతుందని, కరోనా మహమ్మారి సమయంలో కూడా వాలం టీర్లు ప్రజలకు అందించిన సేవలు అభినందిం చదగ్గ విషయమని పేర్కొన్నారు.అనంతరం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల సచివాలయ వాలంటీ ర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాలు అందించి ప్రోత్సహించి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓ రసూల్, జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు కోడి రమణ, విజయ నాయుడు, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, గుల్జార్ బేగం, కాంతమ్మ, శ్యామల, రాజేశ్వరి, రంగనాయకులు, రాజశేఖర్, ఖాదర్ భాషా, కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్ర ౦మౌళి, వైకాపా నాయకులు, రవి మస్తాన్, సిద్దయ్య, డ్వాక్రా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ అడ్మిన్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే వైయస్సార్సీపీ లక్ష్యం

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే వైయస్సార్సీపీ లక్ష్యమని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బి.కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయ ఆవరణంలో వైయస్సార్ జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలను అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం అందాలంటే మరోసారి సీఎం జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని 1007 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్, ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పిటిసి రామచంద్ర, నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో నూర్జహాన్, వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్, వైసీపీ నాయకులు మాలిక్, పసుపులేటి మోహన్ బాబు, చిన్ని కృష్ణ, జివి రమణ, ప్రభాకర, జాబీర్, ఎస్-ఎస్ ఫయాజ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను పరిశీలించిన స్టేట్ మానీటరింగ్ టీం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాంను మంగళవారం స్టేట్ మానీటరింగ్ టీం సందర్శించింది. ఈ టీం కన్వీనర్ గా డాక్టర్ కే రామకృష్ణ డైట్ ప్రిన్సిపాల్ వ్యవహరించారు. ఈ టీంలో రాజేంద్రప్రసాద్ ఫ్యాకల్టీ డైట్, నరసింహారెడ్డి జి సి నాగప్ప పరిశీలకులుగా వ్యవహరించారు. ఇదితోపాటు యర్రగుంట్ల మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ పాల్గొన్నారు. వీరు పాఠశాలలో నిర్వహించబడుతున్న ఎల్ఐసిని గమనించి ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న పాఠశాలల సముదాయపు సమావేశాలను పరిశీలించారు.

# సూపర్ సిక్స్" పథకాలతో టీడీపీ - జనసేన గెలుపు తథ్యం

### ప్రజా భవిషత్తుకు భరోసా కల్పించడమే టీడీపీ లక్ష్యం - బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచారంలో నల్లారి



**పీలేరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లాపీలేరు మహానాడులో తెదేపా అధినేత చంద్ర బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ గ్రాండ్ విక్టరీ సాధించడం తథ్యమని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.పీలేరు మండలం గూడరేవు పల్లి గ్రామంలో కార్యకర్తలతో కలిసి నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గూడరేవు పల్లిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి జండా ఆవిష్కరించారు. మర్రిమాకుల పల్లి, తాండా, పుట్టా వాండ్ల పల్లి, రామానాయక్ తాండా, గూడరేవు పల్లిలో పలు గ్రామాల్లో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచి నీరు, పూర్ టు రిచ్ పథకాలకు రాష్ట్ర ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంచుతూ పథకాల గురించి తెలియ జేశారు. జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి వనరులు సృష్టించడం చేతగాక మోసపూరిత పథకాలతో పై నుండి పండును చేతిలో పెట్టి కింద నుండి రసాన్ని పిండి పిప్పి చేస్తున్న విధానంతో భావితరాలకు భరోసా ఇవ్వలేని పాలనకు ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.కల్లబొల్లి మాటలతో ఇంత కాలం ప్రజలను మోసం చేసిన అధికార వైసీపీ నేతలకు తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతిలో అన్ని రంగాల్లో మోసపోయిన రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పేందుకు తాము భవిష్యతకు భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలు మేలు జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శాశ్వత నిత్యాన్న పథకానికి విరాళాలు

**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములోశాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందించడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా భక్తులకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్ధ ప్రసాదాలు వేద పండితులచేఅందజేయడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, ఛైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలియజేస్తూ అన్నదాతల వివరాలను తెలిపారు.1. జక్కు తులశమ్మ కుమారుడు చెన్న కృష్ణా రెడ్డి కోడలు లక్ష్మీ సుజాత యర్రగుంట్ల. 25,000 రూపాయలు,2.కీ.శే.యాపరాలవెంకటయ్యధర్మపత్ని కీ.శే. లక్షుమ్మ జ్ఞాపకార్ధం కుమారుడు అన్నయ్య కోడలు లక్ష్మి దేవిమైదుకూరు. 25,116 రూపాయలు,3. నల్లపునేని కృష్ణయ్య ధర్మపత్ని మనోహరమ్మ కుమారుడు హరి ప్రసాద్‌కోడలుసుమలతరాజంపేట.20,116 రూపాయలు పైనతెలిపిన విధంగాభక్తులుఅన్నదాన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని వివరాలు తెలిపారు. ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వైభవంగా ఉత్తర ద్వార దర్శనం

### గాయత్రీమాతా మహాయజ్ఞం - జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులు..



**కమలాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణస్వామిని దర్శించుకునెందుకు వేకువజామునుంచే భక్తులు బారులుతీరారు, ఉదయం 10.00 గం.ల నుండీ శ్రీ అనపాటి నాగరాజు గురూజీ దివ్య ఆశీస్సులతో సిద్ధ సమాధి యోగ కడప శాఖ ఆధ్వర్యంలో పంచముఖి గాయత్రి మహాయజ్ఞం దిగ్విజయంగా అశేషజనవాహినితో ప్రారంభించి, చివరిగా పూర్ణాహుతితో యజ్ఞాన్ని ముగించారు, స్వామివారికి భక్తిశ్రద్ధలతో విబరాపురం వారు తాళ భజన నిర్వహించడం జరిగింది, అలాగే పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ కోలాట బృందం వారిచ్చే కోలాటం నిర్వహించడం జరిగింది, మాఘమాసంలో హరిహర దేవతామూర్తులు నిత్య కళ్యాణ మూర్తులుగా వెలసిన ఈ ఆలయంలో శుక్ల ఏకాదశికి ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవటంతో పాటు, పంచముఖి గాయత్రీ మాత మహా యజ్ఞంలో పాల్గొనటం వల్ల సకల బాధలు, సమస్యలు, తొలగి మానవాలి అందరికి





సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అత్యంత శుభ ఫలితాలు చేకూరుతాయి. సాయంత్రం గరుడ వాహనంపై మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వారిని మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు, మహాహారతి తరువాత ఆలయ ప్రధాన సేవకులు డా.కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శనానికి జిల్లా నలుమూలలలో నుంచి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు, భోజనాలు ఏర్పాటు చేశారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
బుధవారం 21 ఫిబ్రవరి 2024

# రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులుగా వెన్నపూస అరవింద్ నాథ్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యార్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆదేశాల రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా సింహాద్రిపురం వాసి అరవింద్ నాథ్ రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అరవింద్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ నన్ను రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. నేను ఈ భాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ రెడ్డికుటుంబసభ్యులకు రైతులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తూ,సొసైటీ నియమ నిబంధనలకు కట్టుబడి. రెడ్డి జాతికి రైతులకు సేవ చేస్తాను అని చెప్పడం జరిగింది. అరవింద్ నాథ్ రెడ్డి రైతు బాగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి కాలవ జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డిరాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి , రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వాటిలో భాగంగాసభ్యత్వం కొరకు 9704093708 నెంబర్ను సంప్రదించగలరు తెలియజేశారు.



వీరబల్లి మేజర్న్యూస్ : వీరబల్లి మండలం లో మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు గాలివీటి విశ్వనాధ రెడ్డి 97వ జన్మదిన వేడుకలను జరుపుకున్నామని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తన తండ్రికి ఎంతో మంచి పేరు ఉన్నదని ఆయన అడుగుజాడల్లో నిరంతరం నడుచుకుంటానని ఎంపీపీ తెలిపారు వికలాంగులకు వృద్ధులకు చేనేత కార్మికులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పేద ప్రజలకు తన తండ్రి ఎన్నో కుటుంబాల వారిని ఆదుకున్నాడని ఆయన గుర్తు చేశారు నిరంతరం తన తండ్రి ఆశయాలు మేరకు పేద ప్రజల ఆదుకుంటానని ఎంపీపీ తెలిపారు ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాలంటీర్లుకు సేవా మిత్ర,రత్న,వజ్ర పురుష్కారాలను అందజేసిన ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రామ ,వార్డువాలంటీర్లసేవలకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలను ప్రదానంకార్యక్రమంలోప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి , ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,ఎంపిపి చీర్ల నాగమ్మ,వైస్ ఎంపిపి గౌరీశంకర్ రాజు, వైస్ ఎంపిపి సుమిత్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్రాజు,బీసీనాయకులుసిద్దయ్య,సర్పంచ్జైపాల్రెడ్డి,రఫీ, మౌలా, ఎంపిడిఓ కుళాయి స్వామి, డిప్యూటీ తాసిల్దార్ రామ్మో హన్,వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది , ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.






# సేవలతో ప్రజల మన్ననలు పొందండి

## కౌన్సిల్ సాధారణ సమావేశం - మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పురపాలక పరిధిలో ప్రజలకు సేవలు అందించి వారిమన్ననలుపొందేవిధంగా పురపాలక సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి కౌన్సిల్ సమావేశానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వం ప్రసాద్ వైస్ చైర్మన్ హాఫీజ్,లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా అజెండాలోని అంశాలను వినిపించి కౌన్సిలర్ ఆమోదాన్ని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధం సభ విజయవంతానికి కృషిచేసిన ప్రజాప్రతినిధులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందించేటువంటి సేవలు మరింత మెరుగుపరిచే విధంగా ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బందితో సమన్వయపరచుకొని ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అదేవిధంగా పట్టణ పరిధిలో నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని, పట్టణ పరిధిలో పరిశుభ్రతపై శానిటరీ సిబ్బంది మరింత దృష్టి సారించాలని, మున్సిపాలిటీ ఆదాయ వ్యయాలకు సంబంధించి చర్చలో భాగంగా విద్యుత్ కు అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని వాటికి ప్రత్యామ్నాయంగా సొంతంగా సోలార్ వ్యవస్థను నిర్మాణానికి అడుగులు పడాలని వాటి ద్వారానే మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకొని వేయాన్నితగ్గించుకునిఅవకాశం కలగని తెలియ జేస్తూ,ప్రతివార్డులోకౌన్సిలర్లువిస్తృతంగా పర్యటించి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ప్రభుత్వానికి మద్దతు తెలిపేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, లక్ష్మీ భార్గవి లక్ష్మీప్రసన్నకోఆప్షన్చంద్రమౌళి, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన వివేకానంద ఫౌండేషన్ సంస్థ

## లక్ష సాధన కోసం నిరంతర కృషి అవసరం - సీఐ చిరంజీవి



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ బాలికలకు పరీక్షలు రాసేందుకు అవసరమైన పరీక్షా సామాగ్రిని మంగళ వారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల సిఐ చిరంజీవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ చిరంజీవి మాట్లాడుతూ ఆకతాయిల వలన ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చాడు. పరీక్షల పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలోని 108 మంది బాలికలకు దాదాపు పదివేల రూపాయలు విలువైన పరీక్షా సామాగ్రిని అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన హెచ్.పి.గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కత్రిమల ఓబులేసు అందజేశారు.వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులనుసన్మార్గం వైపునడిపించడంకోసంసంస్థఎల్లప్పుడూముందుంటు ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఎ. జయరాం,నజీమా బేగం, ఎ. పద్మావతి, కె. సుప్రజ కె. ధనలక్ష్మి , బి.లూస్సీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాదరణ చూస్తే గెలుపు ఏకపక్షమే

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** తాను గత 6 రోజులుగా నిర్వహిస్తున్న ప్రచారంలో తమ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూస్తే రానున్న ఎన్నికలలో వైసీపీ గెలుపు ఏకపక్షమే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగామంగళవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, వారి సతీమణి రాచమల్లు రమాదేవిని అశేష జనవాహిని మధ్యలో 4 వార్డు రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాచమల్లు దంపతులు వారి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, వారి సతీమణి పాతకోట కృష్ణవేణి కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మహిళలు వైసీపికి ఏకపక్షంగా మద్దతు తెలపడం సంతోషకరమ న్నారు. 4వ వార్డులో స్థానిక నాయకత్వం, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి ఆర్య వైశ్యులు అధికంగా వున్నందున వారితో మమేకమై వారికి సంక్షేమం, అభివృద్ధి చేశారన్నారు. అధిక శాతం ధనికులున్న ఈ వార్డులో కూడా దాదాపు 17 కోట్ల మేర సంక్షేమ ప్రజలు స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో శాసనసభ అభ్యర్థిగా 3వ సారి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని, పార్లమెంటు అభ్యర్థిగా వైయస్ అవినాష్ పథకాలను అందించామని వివరించారు. నాడు నేడు క్రింద అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ అభివృద్ధి, తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు, ప్రగతి నగర్లో సిసిరోడ్డు, కాల్వలు, మౌలిక సదుపాయాల కల్పన జరిగిందన్నారు. సిరిపురి కాంప్లెక్స్ ఏర్పాటు చేశామని, వైఎంఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్చీ తదితర అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు వైసీపీకి మద్దతుగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికలలో తమ గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి నాగరాజు, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రా రెడ్డి, వార్డు ముఖ్యనాయకులు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

## - శ్రీసంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మండలంలోని సిటిఎం పంచాయతీ,చిన్నాయనచెరువుపల్లి,రేగడగొల్లపల్లిలో వెలసిన శ్రీసంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ ధర్మకర్త బీదం మల్లయ్య,ఆలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),శివయ్య, రాజన్న (ముదివేడు),పి.సురేంద్రయాదవ్ (ముది వేడు), నందకుమార్,భాస్కర్ (మంద్యంవారి పల్లి), భాస్కర్రెడ్డి(సోమల),చంద్రశేఖర్,జీవి నాయు డుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్వజ స్తంభప్రతిష్టతోపాటు కుంభా భిషేకం నిర్వహించడం జరిగింద న్నారు.మాఘ శుద్ధ దశమి రోజున ధ్వజస్తంభ ప్రతిష్ట చేయడం శుభసూ చకమన్నారు. శ్రీనేల మల్లేశ్వర స్వామి ఆశీస్సులుప్రజలందరిపైనా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఆ పరవశివుడు దీవెనలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు దాతలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రతిరోజు ఆలయంలో పూజలు నిర్వహిస్తు న్నామని,ఇక ప్రతి సోమవారం అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతిఏడాది శివ రాత్రివేడుకలు ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈధ్వజస్తంభప్రతిష్టమహోత్సవానికి విచ్చేసిజయప్రదంచేసినభక్తులు, గ్రామస్తులకు ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రజలందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని ఎలక చెట్టు పల్లి గ్రామంలో ప్రజలతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు అలాగే రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు మరియు బాల్య వివాహాల గురించి విశదీకరించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# సుగవాసి ప్రసాద్ బాబును కలిసిన గురిగింజకుంట యువకులు



**రాయచోటి, మేజర్‌న్యూస్:** సంబేపల్లె మండలం గురిగింజకుంట కు చెందిన యువకులు రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంని మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన సందర్భంగా విచ్చేసినవారు మంగళవారం గాలివీడు రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చేఎన్నికల్లో టిడిపి వైపే మా యువత మద్దతు ఉంటుందని వారు చెప్పారు.

# గ్రామ స్వరాజ్య స్థాపన వాలంటీర్ల ద్వారానే సాధ్యమైంది

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** గ్రామ స్వరాజ్య స్థాపన వాలంటీర్ల ద్వారానే సాధ్యమైందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడీవో కార్యాలయంలో వాలంటీర్లకు సేవా పురస్కార పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిజం చేసిందన్నారు. వీరి ద్వారా పాలన సులభతరం, వేగవంతమైందని వివరించారు. అనంతరం సేవ చేసిన వాలంటీర్లకు అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### - డాక్టర్ ఎస్ఎఫ్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిచెంది..సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం కరస్పాండెంట్ బి. విజయ భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కళాశాలలో విధ్యార్థినిలు వివిధ సాంస్కృతిక, ఆట పాటల సందళ్లు చేశారు. డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవగుణం, దేశభక్తి, జాతీయ సమైక్యత, తల్లిదండ్రుల విలువ, సమాజ విలువ పట్లఅవగాహనకలిగిండాల న్నారు. అలాగేసమాజపురోగతికి భాగ స్వామ్యంకావాలని, చదువులు నేర్పించేఉపాధ్యాయ, అధ్యాపకులు, తమను జన్మనిచ్చిన తలిదండ్రులకు విధేయత చూపాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత, నిజాయితీ, చిత్తశుద్ధి కలిగి తమ కళలను సాకారం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడలు, సంస్కృతి-సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా జీవితంలో మనం ఏ దశలో ఉన్నా నైతిక విలువలు చాలా అవసరమని, విద్యార్థులే దేశ భవిష్యత్తు, విద్యార్థి జీవితంలో వారికి అందించిన విలువలపై మన దేశ భవిష్యత్తు ఆధారపడిఉందన్నారు. నైతిక విలువలు జీవితంలో అన్నినిర్ణయాలకుమార్గంసుగమంచేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చందన, వైద్యులు డాక్టర్ షాహీన, డాక్టర్ అన్వర్, డాక్టర్ సుఫీయా, డాక్టర్‌మెహతాబ్, విద్యావేత్త ముబీనా పాల్గొన్నారు.




# చైతన్య సంస్థకు రూ.45 వేలు విలువ చేసే సామాగ్రి వితరణ

### - దాతలకు కృతజ్ఞతలు తెలిపిన నిర్వాహకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక బర్మా వీధి నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కీర్తిశేషులు అమ్మిశెట్టి కొండయ్య,అమ్మిశెట్టి శ్రీనివాస్ కుమార్ల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు బాల బాలికలకు అవసరమైనటువంటి రూ.45 వేలు విలువచేసే గోద్రెజ్ అలమారాలు, ఫ్యాన్లు బహుకరించారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఎంతోమంది నిరాధారణకు గురైన పిల్లలను,వృద్ధులను చేరదీసి వారి యోగక్షేమాలను చూస్తున్న ఎంపీ ఆనందన్ సేవలు అమోఘమని కొనియా డారు.ఈ సంస్థకు తమ వంతు సహకారం అందించడం ఆనం దంగా ఉందన్నారు. భవిష్యత్తులో సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ మాట్లా డుతూ నిస్వార్థమైన సేవలు అందిస్తున్న తమకుదాతలసహకారం మరువలేనిద న్నారు. రూ.45 వేలు విలువచేసే సామాగ్రిని అందించిన అమ్మిశెట్టి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ ఎంపీ ఆనందన్, ఎగ్జిక్యూటివ్ నెంబర్,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ ఏ.కృష్ణ చరణ్,ప్రిన్సిపాల్ ఏ.కవితా రాణి అమ్మిశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బిసి భరోసా బాట

### నాయి బ్రాహ్మణుల సంక్షేమమే టిడిపి ధ్యేయం



నాయి బ్రాహ్మణులతో కరపత్రాలను విడుదలచేసిన భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నాయి బ్రాహ్మణుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం కరపత్రాలను, మంగళవారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,భూపేష్ సుబ్బరామిరెడ్డి , ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణులకు బ్యాంకుతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వడం జరిగింది. నేడు జగన్ రెడ్డి కార్పొరేషన్ ను రద్దుచేసి దగా చేశారని అన్నారు, అలాగే వాయిద్య కళాకారుల కోసం చిత్తూరు రంగారెడ్డి అనంతపురం జిల్లాలలో సంగీత పాఠశాలలు ఏర్పాటు చేస్తే వాటిని అధికారంలోకి వచ్చాక మూసివేశారని అన్నారు, చంద్రబాబు 80 కోట్ల ఖర్చుతో నాయి బ్రాహ్మణులకు ఆదరణ పథకం ద్వారా కుర్చీలు డోలు నాదస్వరం ఇతర వాయిద్య పరికరాలు 90 శాతం సబ్సిడీతో అందిస్తే జగన్ రెడ్డి ప్రభుత్వాలు ఆదరణ పథకమును రద్దు చేశారని అన్నారు.ఈ సందర్భంగా కడప నాయి బ్రాహ్మణ సాధికార పార్లమెంట్ సభ్యుడు దేవగుడి సుబ్బారాయుడు మాట్లాడుతూ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాయి బ్రాహ్మణులకు దగా ద్రోహం తప్ప చేసిందేమీ లేదు అని అన్నారు. ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ రూపాయి కూడా ఖర్చు చేయలేదని సుమారు పది లక్షల మంది నాయి బ్రాహ్మణులు ఉంటే చేదోడు పేరుతో పదివేలుచేతిలోపెట్టివిద్యుత్‌రాయితీ రద్దు చేశాడు. 2024లోజరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని అలాగే జమ్మలమడుగులోభూపేష్‌రెడ్డినిఅత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగాగెలిపించుకొనిమననాయి బ్రాహ్మణులహక్కులు ఆకాంక్షలు నెరవేర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోన్యాయ బ్రాహ్మణ కడప పార్లమెంటు సాధికార సభ్యుడు దేవగుడి సుబ్బరాయుడు, దొమ్మర నంద్యాల నరసింహులు, ప్రసాదు, కాశీ విశ్వనాథ్, లోకేష్ చరణ్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు- ఓటు నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు

### 18 సం నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి




**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్.యస్.యస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహిం చారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ బి.కె.వెంకటేశ్వర్లు,ఎం ఆర్ ఓరమేష్ బాబు,డిప్యూటీ ఎమ్.ఆర్.ఒ.జగదీష్, అమృత సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగాముఖ్య అతిథి అయినటువంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యతను మరియు ఓటు నమోదుకు కావలసిన అర్హతలు తెలిపారు.18 సం నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఎటువంటి ప్రలోభాలకు లొంగకూడదని,భారత రాజ్యాంగ ప్రకారం ఓటుహక్కును పొందాలంటే భారత దేశ పౌరులుగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్.ప్రిన్సిపల్.ఎల్.సుధీర,పి.ఆర్.ఒ.డా.సి.బాలనారాయణ, ఎన్.ఎస్.ఎస్.పి.ఒ.డా.యు.శ్రీనీత,డా.ఎస్.సుగుణమ్మ,డా.కె.విజయలక్ష్మి,డా.పి.రాధిక, శ్రీనివాసులు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# దొరసానిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష



**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ న్యూస్ :** మండలంలోని కామనూరు పి హెచ్ సీపరిధిలోని దొరసానిపల్లె సచివాలయం పరిధిలోని ప్రజలకు గురూజీ స్కూల్ వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్యా ధికారి డా. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డా సుదేష్ణ జనరల్ మెడిసిన్ డా హిమబిందు పీడీయా ట్రీషియన్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రతాప్ రెడ్డి పాల్గొని 388 మంది కి వైద్య ఆరోగ్య సేవలను అందించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా డీ పీయంఓ డా. శశి భూషణ్ రెడ్డి పర్యవేక్షించారు. ప్రజలు ఈ వైద్య అవగాహన శిబిరాలను ఉపయోగించుకోవాలిదీర్ఘకాళికవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది సూచనసలహాలుపాటించాలనిపేర్కొన్నారు.ఈకార్యక్రమంలోస్థానిక నాయకులులక్ష్మినారాయణ పంచాయతీ కార్యదర్శి మోహన్ రెడ్డి సీ హెచ్ ఓ కృష్ణమ్మ సూపర్వై జర్ బి ఏ వర ప్రసాద్ చంద్రకళ డి ఏ ఓబులేసు నాగేంద్ర గురూజీ స్కూల్ కారస్పాండెంట్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య మిత్ర సుబ్బలక్ష్మి ఆరోగ్య సిబ్బంది శ్రీధర్‌దివ్యలక్ష్మిసుప్రజశ్రీనివాస్ చంద్ర శేఖర్ లక్ష్మి నారాయణ ఆశాకార్యకర్తలు లక్ష్మిదేవి సుజాత పుష్ప డి ఈ ఓ ప్రసన్న దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో ప్రతిభ చూపిన వారియర్స్ క్రీడాకారులు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఈనెల 18వ తేదీన కడప జిల్లా చాపాడు సిబిఐటిస్కూల్లోజరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో వారియర్స్ అకాడమీ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపారు. వారియర్స్ అకాడమీ తరుపున 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో 7 గోల్డ్ మెడల్ 9 సిల్వర్ మెడల్ 9బ్రాంచ్‌మెడల్‌సాధించారు.నదిష్,గురువెంకటతేజ,మోక్షిత్,భరత్ ,సాయి కృష్ణతేజ,గణేష్ ,మౌనవర్ధన్‌లు గోల్డ్ మెడల్ సాధించారు. వీరందరూ మరెన్నో విజయాలుసాధించి మెడల్స్‌తీసుకురావాలనికోరుతూవారియర్స్ అకా డమీ కోచ్‌సుభాష్,బాలు,రఫీ,గురుసాయి,నయీమ్,నారాయణ అభినందించారు.



# వైసీపీ నుండి పలువురు టిడిపిలో చేరిక

టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన పలువురు వైసీపీకి చెందిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు మంగళవారం. పార్టీలో చేరిన వారు వెంకటేష్, శ్రీకృష్ణ,వెంకటరాముడు, సుబ్బ య్య,రామాంజనేయులులకుకండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిం చడం జరిగి ంది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించిచంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రిగా నన్నుఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు అనంతరం భూపేసిడి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను మోసం చేశారని ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి సుఖశాంతులు లేకుండా జీవ నంగడపాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలోరాయల్‌కిరణ్, గుర్రప్ప, రామాంజనేయులు,నాగార్జున,రామా రావు, రామా ంజ నేయులు, ఏసన్న, సుబ్బరాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం
**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం

**చిట్వేలి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్ నందు జరిగిన గ్రామ ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర పురస్కరాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ,ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, ఎంపీపీ చంద్ర,వైఎస్ఆర్సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లిశెట్టి వెంకటరమణ,డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, జిల్లా టూరిజం డైరెక్టర్‌సుధాకర్‌రాజు, ఎంపీడీవోరంగారావు,తాసిల్దార్‌జ్ఞానేశ్వరి,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరులో ఎపి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌డి విజయ జ్యోతి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వ హిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం ప్రజలపైఅనేక విధాలుగా అధిక పన్నులు వేస్తూ , ఇష్టా రాజ్యం గా భూకబ్జాలు , దాడులు చేస్తున్నారని , కరెంట్ బిల్లులు, నిత్య వసర ధరలు ,పెట్రోల్ ,డీజిల్ పెంచడంతో ప్రజలు ఎంతో బాధపడు తున్నారని రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ,రాష్ట్ర భవిష్యత్తును కాపాడగలిగే ఏదైనా రాజకీయ పార్టీ ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారుబద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆమె పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించవలసిందిగా ఆమె పేర్కొన్నారు

# ఇంటింటికి రేషన్ సరుకులు సరఫరా చేయాల్సిందే



తహశీల్దార్ మురాషావలి

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ఇంటింటికి రేషన్ సరుకులను చౌకదుకాణాల డీలర్లు ఎం.డి.ఎం ఆపరేటర్లు సరఫరా చేయాల్సిందేనని తహశీల్దార్ మురాషావలి స్పష్టం చేశారు. సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీపై ఎం.ఆర్.ఐ, వీఆర్వోలు, చౌక దుకాణ డీలర్లు, ఎం.డి.ఎం ఆపరేటర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని వారి ఇండ్ల వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు అందించాలన్నదే ప్రభుత్వ ఉదేశ్యమన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వాహనాలను సమకూర్చిందన్నారు. డీలర్లు, వాహనాల ఆపరేటర్లు ప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలన్నారు. అలాగే మండలంలోని పక్కా గృహాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. లబ్ధిదారులకు పక్కా గృహాలను పూర్తి చేసుకుందుకు రుణాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు పక్కా గృహాలు పూర్తి చేసినవెంటనే వారి ఖాతాల్లో బిల్లులు జమ అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అనురాధ, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# సంక్షేమ కార్యక్రమాలకు...వాలంటీర్ల వ్యవస్థ వెన్నెముక

వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం – ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు ఘన సన్మానం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య.. సంక్షేమ కార్యక్రమాలకు వాలం టీర్ల వ్యవస్థ వెన్నెముక లాంటిదని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీ, జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు ఎంపిడిఓ దివిజ సంపతి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఉత్తమసేవలందించిన 5 మంది వాలంటీర్లకు సేవారత్న,270మందివాలంటీర్లకు సేవా మిత్రప్రశంశప్రోత్సాహకఅవార్డులు అంద జేశారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా, పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కుటుంబాలకు చేరవేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా, అవినీతికి తావివ్వకుండా నేరుగా లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి వాలంటీర్లు అందిస్తున్న సేవలు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామ స్వరాజ్య సంస్థాపన కోసం సిఎం జగన్ సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. వాలంటీర్లు సంక్షేమ పథకాలు లబ్ధిదారునికి చేరవేసేందుకు మరింత ఉత్సాహంగా పని చేయాలని, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డుసభ్యులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేంపల్లిలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం..



**కడప మేజర్‌న్యూస్ :** వేంపల్లి లోని డివి సుబ్బారెడ్డి మెడికల్ స్టోర్స్ లో బుధవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.ప్రమోద తెలిపారు. మంగళవారం మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేంపల్లి మండలం పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంతాన లేమితో బాధపడుతున్న దంపతులు ఈ శిబిరానికి రావాలని సూచించారు. ఈ శిబిరానికి విచ్చేసే వారికి డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో 30 రోజులపాటు ఉచిత కన్సల్టేషన్ ఉంటుంద న్నారు. ఉచిత కౌన్సిలింగ్ తో పాటు నాకు సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు. మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ఐవిఎఫ్, ఐయుఐ, ఇక్సీ తదితర వైద్య చికిత్సలు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరానికి రాదల్చినవారు 7995629110 అనే సెల్ నెంబరును సంప్రదించాలని ఆమె కోరారు.

## నిండు గర్భిణీకి హెల్పింగ్ మైండ్స్ బాసట



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిండు గర్భంతో ఉన్న భార్యను భర్త బస్టాండులో వదిలేసి వెళ్లిన ఘటన సోమవారం రాత్రి బి.కొత్తకోటలో వెలుగు చూసింది. మంగళవారం మదనపల్లికి చెందిన హెల్పింగ్ మైండ్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అబూబక్కర్ సిద్దిక్ స్పందించారు.సభ్యులు దినకర్,ఇలియాజ్,కిరణ్ లతో కలసి జిల్లా ఆస్పత్రి ప్రసూతి వార్డులో ఉన్న బాధితురాలు గంగను పలకరించారు.ఆమెకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి,ప్రసవ సమయంలో ఇబ్బంది పడకుండా కొత్త బట్టలు,ఇతరత్ర సామాగ్రితో పాటు ఆమెకు మూడు పూటల కావలసిన భోజన వసతికి అన్ని ఏర్పాట్లు చేశారు.కర్ణాటక రాష్ట్రం చేలూరు సమీపంలోని బాగేపల్లికి చెందిన వెంకటేష్ 10 నెలల గర్భంతో ఉన్న దివ్యాంగురాలైన భార్య గంగ (35)ను తీసుకువచ్చి బి.కొత్తకోట బస్టాండులో మూడు రోజుల క్రితం వదిలిపెట్టి వెళ్లి పోయాడు.భర్త ఎంతకు రాలేదని కన్నీటి పర్యంతమైన బాధితురాలని బి.కొత్తకోట బీసీ కాలనీకి చెందిన ఆశా వర్కర్ భారతి 108లో తీసుకొచ్చి మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చేర్పించింది.డాక్టర్లు పరీక్షించి ఆమెకు కడుపులో కవల పిల్లలు ఉన్నారని నిర్ధారించారు.ప్రసూతి సమయంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.గర్భిణీ గంగకు ఎటువంటి సహాయం కావాలన్న అండగా హెల్పింగ్ మైండ్స్ అండగా ఉంటుందని వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ భరోసా కల్పించారు.

## 23న వాలంటీర్‌లకు సన్మాన కార్యక్రమము

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** 23వతేదిన మండల పరిషత్ కార్యాలయం రాజంపేటయందు జరుగు వాలంటీర్‌ల సన్మాన కార్యక్రమ మునకు హాజరగుట గురించి సూచిక: రాజంపేట శాసన సభ్యులు ఉమ్మడి జిల్లా పరిషద్ చైర్మన్ ఆకేపాటి అమర్నాద్ రెడ్డి పాల్గొనుదురు. మండలంలోని ప్రజా ప్రతినిదులైన మండలఅద్యకులు యం.పి.టి.సిలు. సర్పంచులు, జడ్.పి.టి.సి సభ్యులు వారికి ఈవిషయముతెలియ పరుచుచూ ఈ సమావేశమునకు హాజరు కావాలసినదిగా కోరడమైనది.కావున అన్నీ సచివాలయాల కార్యదర్శులకు తెలియచేయడం ఏమనగా మీ సచివాలయ పరిదిలో పనిచేయుచున్న వాలంటీర్లను సన్మాన కార్యక్రమమునకుహాజరయ్యేటట్లు తగిన చర్యలు తీసుకొని మీకు సంబందించిన వాలంటీర్ల తో సహా వ తేదీ, ఉదయం 10.00 గంటలకు హాజరు కావల్ని రాజంపేట మండల పరిషద్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## చెన్నకేశవ స్వామి మాన్యం స్వాహా చేయాలని చూసింది వరద కుటుంబమే

### - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తన నివాసానికి సమీపంలోని చెన్నకేశవ స్వామి మాన్యం గతంలో స్వాహా చేయాలని చూసింది వరద కుటుంబమే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం 4వ వార్డులో ఆయన మాట్లాడుతూ 2005లో స్వయానా వరదరాజులరెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డి చెన్నకేశవస్వామి దేవుని మాన్యం స్వాహా చేయాలని యోచించారని, ఇందుకు తమ వద్ద ఆధారాలున్నాయని తెలిపారు. తాను 40 కోట్ల భూమిని స్వాహా చేయాలని చూశానని చెప్పిన ఆయనే తర్వాత రోడ్డు వేశానని ఒప్పుకున్నారని, కానీ తరువాత స్వాహా చేయాలని ఆలోచిస్తాననడం సరికాదని వివరించారు. తాను దేవుని మాన్యం ఆక్రమించనని స్పష్టం చేశారు. తాను తన జీవితంలో హత్యలు చేయలేదని, భవిష్యత్తులో చేయనని ప్రమాణం చేస్తానని, వరద రాజులరెడ్డి కుటుంబం దేవుని మాన్యం స్వాహా చేయాలని ఆలోచించలేదని, బ్రాహ్మణుని హత్య విషయములో ప్రమేయం లేదని, డిఎడబ్ల్యూ కాలేజీని ఆక్రమించే యత్నం చేయలేదని ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజలు నిజానిజాలు గుర్తించి, సేవ చేసే వారిని ఆదరిస్తారని స్పష్టం చేశారు.



## అక్రమ మద్యంపై దాడి

### వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ..




**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో అక్రమ మద్యంపై దాడి చేసిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు వల్లూరు మండలం మిట్టపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి 50 మద్యం బాటిల్ ను స్వాధీన పరుచుకున్న ఎస్సై, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు..

## పది ఇంటర్ తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మార్చిలో జరగబోవు 10వ తరగతి ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఏపీ మోడల్ స్కూల్లో 11వ వార్షికోత్సవ ఇంటర్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్లో పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించడం ఒక వరమని అందులో అటల్ టింకరింగ్ మెకానికల్ ఒకేషనల్ విద్యలు అందిస్తున్నామని ప్రతి పేద విద్యార్థి కష్టపడి చదివి మంచి పదవులు అలంకరిం చాలని ఆయన విద్యార్థులు కోరారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు మంచి డిగ్రీ పొంది ఐఏఎస్ ఐపీఎస్ లాంటి గ్రూప్ వన్ పరీక్షలకు ప్రిపేర్ అయి మంచి ఆఫీసరుగా తమ ముందుకు రావాలని ఆయన అన్నారు.2024 మార్చిలో జరగబోవు 10వ తరగతి ఇంటర్ మీడియట్ లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థి విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నాటకాలు సినిమా పాటలకు డాన్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగయ్య అధ్యాపకులు నిత్యపూజయ్య, సుధాకర్, రాజ్ కుమార్ సుజాత శ్రీనివాసులు విజయ విజయ్ కుమారి అరుణ్ కుమారి శ్రీకళ భారతి ,ప్రసాద్ , పిడి సోమశేఖర్ నాయక్ సుధీర్ రసూల్ రాజేశ్వరి సురేష్ ఉమామహేశ్వరి విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు




## వికసీత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** యునైటెడ్ ప్రవాస యాదవ కమ్యూనిటీ కువైట్ వారి సహకారంతో వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెని లక్ష్మీదేవి నరసింహులు యాదవ్ దంపతుల కుమారుడు చెని నాగేంద్ర యాదవ్ 24వ పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దుటూరులోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం, ప్రొద్దుటూరు సేవా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది కార్యక్రమంలోశూలంలక్ష్మీదేవి కుమారి మహేష్ పాల్గొన్నారు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ ఇలా పుట్టినరోజులు పెళ్లి రోజులు వృధాగా ఖర్చు చేయకుండా వృద్ధులకుఅన్నదానంచేయడంచాలా గర్వించదగ్గ విషయమని కొనియాడారు.

## కల్ప వృక్ష వాహనంపై వెంకటరమణుడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో నడి బొడ్డున వెలిసి నటువంటి శ్రీ పద్మావతి సమేత శ్రీ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండగా మంగళవారం కల్పవృక్ష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా వెంకట రమణుడు భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి విశేష పూజలతో కూడినటువంటి పంచామృత అభిషేకాలు సహస్రనామార్చనలు అనంతరం ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగాయి, ఆలయ ప్రధాన అర్చకులు వరదరాజు స్వామి ఆధ్వర్యంలో ఉభయ దారులచే విశేష పూజల అనంతరం సాయంకాల సమయాన పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణుడు శ్రీదేవి భూదేవి సమేతంగా కల్పవృక్ష వాహనంపై పురవీధులలో ఊరేగింపుగా భక్తులు స్వామివారికి కాయ కర్పూరాలందించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులపై దాడిని నిరసిస్తూ, ఖండించిన కమ్యూనిస్టు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం విలేకర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరం పాడు క్రాస్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేస్తూ ,పోలీస్ స్టేషన్లోవినతిపత్రం అందజేశారు.ఈ సమావేశానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు సమతా సైనిక్ దళ్ నాయకులు. అంబేద్కర్ సేవా సమితినాయకులురాష్ట్రంలోని విలేకరులకు మద్ద తుగా నిలిచారు. ఈ సందర్భంగాభారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సమత సైనిక దళ్ ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి చోడవరం సుబ్బ నరసయ్య ,అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పోలంరెడ్డి మల్లికార్జున వారు మాట్లాడుతూశ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన వైసిపి రౌడీ మూకలను వెంటనే అరెస్ట్ చేసి, కేసు నమోదు చేయాలని డి మాండ్ చేశారు. దాడికి పాల్పడిన



వారిని తక్షణమే అరెస్టు చేసి దుండగులపై హత్యాయత్నం కేసు నమో దు చేయాలని డిమాండ్ చేశారు జర్నలిస్ట్‌పై దాడికి పాల్పడిన వైసీపీ రౌడీ మూ కల ను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. స్వేచ్ఛను పత్రికా స్వేచ్ఛను కాలరాస్తూ వైసీపీ అరాచకాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణపై దాడి అమానుషమని సిగ్గు మాలిన పిరికి పంద చర్య వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఇలాంటి దొంగసాటు పనులు చేస్తుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మూకల దాడిలో గాయపడిన విలేకరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదు కోవాలన్నారు. ప్రజాసౌమ్యానికి, సమాజానికి సేవ చేస్తూ ప్రజ లకు ప్రభుత్వాలకు వారధులుగా ఉంటూ మంచి చెడు లను ప్రజల ముందు ఉంచుతూ ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టే పత్రికా విలేఖరుల పైన అమా నుషంగా దాడి చేసి గాయపరిస్తే ఇప్పటివరకు ఉలుకు పలుకు లేకుండా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిద్రపోతున్నదని ప్ర భుత్వం పై విరుచుకు పడ్డారు. ఈ ప్రభుత్వ అధి నేత జగన్ కి ఒక పత్రిక ఒక మీడియాలు రెండు దత్తత వీడియోలు పెట్టుకొని ఉప్పొంగి పోతున్నారని జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రెస్ మీడియా. ప్రెస్ రిపోర్టర్లు కలం తో వాళ్ళ సత్తా చూపి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బియ్యాల రమణ వార్తాపత్రిక రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి. హాయ్ నువ్వు చిన్నయ్య సాయంకాల విలేకరులు , సిపిఐ, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ. హరి ఆంధ్రజ్యోతి . హెచ్ఎంటీవీ ఆంధ్రప్రభ విలేకర్ చంద్ర,దళిత నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రేపు శ్యామలా మాతాంగీదేవి విగ్రహ ప్రతిష్ట

**చెన్నూరు మేజర్ న్యూస్:**చెన్నూరు మండలం పుష్పగిరి రోడ్డులోని గోపవరం గ్రామానికి వెళ్లే దారిలో కాశీ పురం వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్యామలా మాతాంగి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పుష్పగిరి పీఠాధిపతి జగద్గురు శ్రీ అభినవోద్ధాండ విద్యాశంకర భారతి స్వామి చేతుల మీదుగా శ్యామలా మాతాంగి దేవి యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.22న మాఘ శుద్ధ త్రయోదశి గురువారం 10:39 నిమిషాలకు ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.కావునమండల ప్రజల ందరూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు తరలిరావాలని వారు తెలిపారు.ప్రజల సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణం చేపట్టామని గతంలో ఎక్కడా లేనివిధంగా శ్యామలా మాతాంగి దేవి విగ్రహాన్ని



ప్రతిష్ఠిస్తున్నామనిమాతాంగిఅమ్మవారు శక్తి స్వరూపిణిగాభక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారుకొలువుఅవుతుందని కావున ప్రజలం దరూ వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని వారు తెలిపారు.అలాగే మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వృషభరాజములచే బండలాగుడు పోటీలు : శ్యామలా మాతాంగీ దేవి నూతన విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గురువారం బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లుఆలయకమిటీ నిర్వాహకులు తెలియచేశారు.రేపు మధ్యాహ్నం పుష్పగిరి రోడ్డులోని గోపవరం గ్రామానికి వెళ్లే దారిలో శ్యామలా మాతాంగి దేవి విగ్రహ ప్రతిష్ట పురస్కరిం చుకొని జాతీయ స్థాయి న్యూ కేటగిరి భాగంలో బండలాగుడు పోటీలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పోటిల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 40000,రెండవ బహుమతిగా 30000,మూడవ బహుమతిగా 20000,నల్గొవ బహుమతిగా 10000,ఐదవ బహుమతిగా 5000 నగదు బహుమతులు అందజేస్తామనితెలిపారు.వివరాలకు 75695 81315 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# రేపు కుట్టీ కోచింగ్ సెంటర్ వారిచే డీఎస్సీ స్టడీ మెటీరియల్ పంపిణీ

– శాఖగ్రంధాలయ అధికారిణి వసంత కుమారి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చిత్తూరు కుట్టి డిఎస్సీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత పుస్తకాల పంపిణి కార్యక్రమం ఈనెల 22వ తేదిన జిల్లా గ్రం ధాలయ సంస్థఅధ్యక్షులుమధుబాల నేతృత్వంలో మదనపల్లి శాఖ గ్రంధాలయం అధికారి వసంత కుమారి ఆధ్వర్యంలో జరుగనుంది. గురువారం జరిగే కార్యక్రమానికి డీఎస్సీకి దరఖాస్తు చేసిన విద్యార్థుల కు సేవాదృక్పదంతో ఉచిత స్టడీ మెటీరియల్లను కుట్టి డియస్సీ కోచింగ్ సెంటర్ సహకారంతో అందజేస్తున్నట్లు వసంత కుమారి చెప్పారు. ఈ మెటీరియల్ కావలసిన మొదటి 50 మంది విద్యార్థులు టెట్ మార్కుల జాబితాతో పాటు టెట్ డీఎస్సీ ఆన్లైన్ అప్లికేషన్ మరియు రెండు ఫోటోలతో శాఖ గ్రంధాలయానికి హాజరు కావాలని చిత్తూరుకుట్టిడియస్సీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పవన కుమారి తెలిపారు.ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇస్తామని తెలియజేశారు.అర్హత,ఆసక్తి ఉన్న మైనారిటీ విద్యార్థులు టెట్, డిఎస్సి ఆన్లైన్ దరఖాస్తులు,టెట్ మార్కుల జాబితా,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల,ఆదాయ ధృవ పత్రాలు, విద్యార్హత సర్టిఫికేట్లు,4 ఫోటోలు తీసుకొనిస్థానికశాఖగ్రంధా లయంలో సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9491844963 మొబైల్ నెంబరును సంప్రదించాలన్నారు.

# నరేంద్ర మోడీ ఫ్లెక్సీని, పార్టీ దిమ్మెను, ధ్వంసం చేసిన దుండగులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి మండలం గాదెల పంచాయితీ తల్లం వారి పల్లె పరిధిలోని భారతీయ జనతా పార్టీ యొక్క జెండా, దిమ్మె , ప్రధానమంత్రి నరేంద్రమోడీ



యొక్క ఫ్లెక్సీ నీ గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి ధ్వంసం చేశారు.ఈ దుర్ఘటనను భారతీయ జనతా పార్టీ, రైల్వే కోడూరు నియోజకవర్గం కోడూరు మండల అధ్యక్షులు శ్రీ నాగినేని బాలసుబ్రహ్మణ్యం బిజెపి నాయకులు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన దుండగులను ప్రభుత్వం వెంటనే స్పందించి , ధ్వంసం చేసిన వారిపై యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని వారు అన్నారు.కాని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం అయితే తీవ్ర పరిణామాలును ఎదుర్కోవాల్సి ఉంటుందని బిజెపి నాయకులు కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

# జర్నలిస్ట్ పై దాడి అమానుషం

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు సీఎం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టు కృష్ణ పై దాడి చేయడం అమానుషమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ పేర్కొన్నారు. సమాజంలో నాలుగో స్తంభంగా పిలవబడేట టువంటి మీడియా రంగానికి, మూల స్తంభాలైన జర్నలిస్టులపై దాడి చేయడం చాలా దారుణమని, దాడి చేయించిన పార్టీకి ఓటమి భయం ఉండడంతో ఇలాంటి చర్యలకు పూను ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా ఆయన డిమాండ్ చేశారు.



# ఘనంగా ఆంజనేయ స్వామి మండల పూజ కార్యక్రమం

ముఖ్య అతిథులుగా వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్, డైరెక్టర్



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు నగరిగుట్టలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి, గంగమ్మ తల్లి ల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు జరిగి41 రోజులు పూర్తి అనంతరంమండల పూజా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వేద పండితులచే ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామావళి, ప్రత్యేక అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లను వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డిలు ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దుశ్శాల్వా గజమాలతో సత్కరించి వేద పండితులచే ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 26వ వార్డు నగరిగుట్టలో పూర్వ చరిత్ర కలిగినటువంటి పీర్ల చావడి వద్ద పాద నిధులు ,దేవాదాయ ధర్మాదాయ శాఖ, మరియు వైయస్సార్కుటుంబసభ్యుల సహాయ సహకారాలతో ఆంజనేయ స్వామి దేవస్థానం, గంగమ్మ తల్లి దేవస్థానం సర్వాంగ సుందరంగా పున ప్రతిష్టించబడి 41 రోజులు పూర్తి అనంతరం మండల పూజా కార్యక్రమాన్ని శాస్త్రవేత్తగా సాంప్రదాయంగా హెూమ పూజ కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, ఆహ్వానాన్ని అందించిన కౌన్సిలర్ లక్ష్మీప్రసన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాలను తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నూర్ భాషా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఓ రసూల్, జెసిఎస్ఇంచార్జ్పార్నపల్లికిషోర్, ఆలయ నిర్వాహకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు భవాని శ్రద్ధాంజలి ఘటిస్తూ అన్నదాన కార్యక్రమం

మన తెలుగు సేవా సమితి కువైట్ (ఎన్ఆర్ఐ), శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ మైదుకూరు

**మైదుకూరు మేజర్న్యూస్ :** కీర్తిశేషులు ఏ భవాని చిన్నారి తల్లి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ ప్రొద్దుటూరులో ఆమడగురులో ఉన్న మాతృశ్రీ వృద్ధాశ్రమంలో మన తెలుగు సేవా సమితి కువైట్ ఎన్ఆర్ఐ వ్యవస్థాపక అధ్యక్షులు నాగ నవీన్ మరియు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ,జాయింట్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు మేనమామ మని రాజు, మేనత్త అమరావతి ఆధ్వర్యంలో భవాని కి శ్రద్ధాంజలి ఘటిస్తూ విశేషా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ మాట్లాడుతూ చిన్నారి తల్లి భవాని ఆత్మ శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఉండాలనిఅన్నదాతసుఖీభవఅంటూ మొదటిసారిగా శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్కుస్పాన్సర్ముందుకొచ్చినందుకు మన తెలుగు సేవా సమితి కువైట్ చైర్మన్ నాగ నవీన్కి కుటుంబానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనస్,సునీల్,జయ ప్రకాష్, సిద్దేశ్వరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా రమణారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు) రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శిగా పి.రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి, కోకన్వీనర్ ఆర్.రమణ తెలిపారు. శని,ఆదివారాలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నందు జరిగిన రాష్ట్రకౌన్సిల్ సమావేశాల యందు జరిగిన నూతన రాష్ట్రకార్యవర్గ ఎన్నికలలో మన పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన రమణారెడ్డి రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం హర్షించదగ్గ విషయమన్నారు. గతంలో కలసపాడు మండలశాఖ అధ్యక్షుడిగా,జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడుగా, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా, రాష్ట్ర కౌన్సిలర్ గా, రాష్ట్ర కమిటీ కన్వీనర్గా,రాష్ట్ర కార్యదర్శిగా,జిల్లా అధ్యక్షుడిగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రమణారెడ్డి విశేష కృషి చేశారన్నారు. అదేవిధంగా పోరుమామిళ్ల ప్రాంతంతో పాటు,కడప జిల్లాలో ఎస్టీయు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాడన్నారు.పోరుమామిళ్ల ప్రాంతంలోని ఉపాధ్యాయలోకానికి తలలో నాలుకవలె ఉండి, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అందరి వాడుగా పేరొందాడన్నారు. అంతే కాక సర్వీసు పూర్తయి లేదా వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబసభ్యులకు రావలసిన ఆర్థిక పరమైన ప్రయోజనాలు సకాలంలో మంజూరు చేయించడం లోనూ మరియు కారుణ్యనియామకం క్రింద ఉద్యోగాలు రావడంలోనూ వారికి సహాయసహకారాలు అంద జేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాడన్నారు. అటువంటి నాయకుడికి రాష్ట్రకార్యవర్గంలో సముచిత స్థానం లభించడం ఆనందదాయకమన్నారు. నూతనంగా రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రమణారెడ్డి మాట్లాడుతూ,పెండింగ్లో ఉన్న పలు సమస్యల పరిష్కారంతో పాటు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్కు గొడ్డలిపెట్టుగా పరిణమించిన సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేసే వరకు పోరాడుతా



మన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి,ప్రభుత్వ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ఉద్యోగులను విస్మరించడం మంచిది కాదన్నారు.వెంటనే ప్రభుత్వం ఈ సమస్యల పరుష్కారంపై దృష్టిసారించాలన్నారు. లేకపోతే జెఏసి ఉద్యమ కార్యాచరణతో తగు బుద్ధి చెప్పడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారన్నారు.

# నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎన్నికల విధులలో బాధ్యతగా వ్యవహరించాలి

## స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం ఇవ్వాలి - ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తవ్వాలి - జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్





**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎన్నికల విధులలో బాధ్యతగా వ్యవహరించాలని, స్పందన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తవ్వాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, నోడల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో స్పందన, సాధారణ ఎన్నికలు 2024, హౌసింగ్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, రీ సర్వే, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎన్నికల విధులలో బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో ఎన్నికల విధులలో ఉన్న అధికారులందరికీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలనిశిక్షణకు సంబంధించిన నోడల్ అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ నోడల్ అధికారులకు వారి వారి విధులను పూర్తి బాధ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల తుది జాబితాలో ఏవైనా తప్పులుంటే వెంటనే సరిదిద్దాలన్నారు. దీనికి సంబంధించిన ఫారం 6,7,8 లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా పై మీడియాలో వస్తున్న కథనాలను పరిశీలించి వాటిపై తగు చర్యలు తీసుకోవాల న్నారు. స్పందన అర్జీల గురించి సమీక్షిస్తూ అర్జీలను త్వరితగతిని పరిష్కరించాలని, అర్జీదారు లకు పరిష్కారం ఇవ్వడంలో జాప్యం చేయరాద న్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇళ్ల నిర్మా ణాలపై సమీక్షిస్తూ... ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో స్టేజి కన్వర్షన్ లలో ఏవైనా పెండింగ్ ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ ఏఈలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి ఇళ్ల కట్టడాలను త్వరగా పూర్తి చేయాల న్నారు.ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ గురించి సమీక్షిస్తూ జిల్లాలో పంపిణీ చేయవలసిన 3 లక్షల 20 వేల ఆరోగ్యశ్రీ కార్డులలో పెండింగ్ లో ఉన్న 1లక్ష 10వేల 648 కార్డులను వెంటనే పంపిణీ చేయాలని, ఈ వారంలో ఈ ప్రక్రియ పూర్తవ్వాలన్నారు. ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.ఎం.లక్ష్మీ కుట్టికి కన్నీటి వీడ్కోలు

## - నివాళులర్పించిన చైతన్య సంస్థ నిర్వాహకులు



మదనపల్లె,మేజర్న్యూస్ : పట్టణంలోని దేవత నగర్ నాలుగో నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు గత 15 సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతున్న కేరళ వాస్తవ్యులు వృద్ధ దంపతులు శ్రీమతి మరియు ఎన్.ఎం కృష్ణకుట్టి నాయర్ (85),ఎన్.ఎం.లక్ష్మికుట్టి (83) వీరికి నలుగురు పిల్లలు ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉండగా కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా కుమార్తెలు పెళ్లిళ్లు చేసుకుని వేరువేరుగా కాపురం ఉంటున్నారు.కూతుళ్లు,మనవళ్ళు అందరూ ఉన్న వీరిని ఆదరించలేదు.గత 15 సంవత్సరాలుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వీరిని అక్కున చేర్చుకుని వీరికి ఒక అద్దెభవనం మరియు నెలకు సరిపడు నిత్యవసర సరుకులు బట్టలు అన్ని అందించి వీరిని సంరక్షించుకుంటున్నారు.గత కొన్ని రోజులుగా ఎన్.ఎం లక్ష్మి కుట్టి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో సంస్థ వారు ఆసుపత్రుకి తీసుకెళ్లి చికిత్స చేయించారు.వృద్ధాప్యం వల్ల సోమవారం పరమపదించారు.వెంటనే చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆమె కుమార్తెలకు కబురు పంపించి వారి సమక్షంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది ద్వారా దహన క్రియలు చేపట్టి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చారు.ఈ సంఘటనను ఉద్దేశించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ దయచేసి తల్లిదండ్రులను నిరాశ్రయులను చేయకండని,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో వారి పోషకాహారం వైద్యం అన్నీ అందించిన పిల్లలు వారిని చూడలేదని ఆత్మ సంతృప్తిని బాధను ఎన్నటికీ తీర్చలేవు.వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ఘట్టం దానిని ఆస్వాదించాలి. అంతేకాని భరించకూడదని తెలియజేశారు.తమ సొంతపిల్లలు చూడకపోయినా సొంత బిడ్డల్లా చూసుకుంటున్నటువంటి ఆనంద్,కవిత రాణి,కృష్ణ చరణ్ కు ఆశ్రయం పొందుతున్న ఎన్.ఎం.కృష్ణ కుట్టి నాయర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# అనుంపల్లి పెద్దాయన రంగయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంలిసాయంత్రం చిట్వేలు మండలం అనుంపల్లి గ్రామం నందు మరణించిన మాదినేని. పెద్ద రంగయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఎంపిపి చంద్ర, వైఎస్ఆర్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మలిశెట్టి వెంకట రమణ, డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ మీద దాడి చెయ్యటం ప్రజా సామ్యానికి గొడ్డలి పెట్టు

## బిజెపి యస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఈ నెల 18 తేదీన అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ మీద కొంతమంది దాడి చెయ్యటం ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టని అని బిజెపి యస్సీ మొర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. జమ్మలమడుగు పట్టణం ఏడవార్డు పరిధిలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూసీఎం జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ శ్రీకృష్ణ పైన దాడి జరిగితే ఇంత వరకు ఆ సంఘటన మీద స్పందించకపోవటం దారుణమని, పత్రికా స్వేచ్ఛను హరించడం, ప్రశ్నించే, మాట్లాడే గొంతులను నొక్కడమే అని ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని వారు విచారణ వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి సంఘటన మీద విచారణ జరిపించి నిందితులను గుర్తించి వెంటనే కేసు నమోదు చెసి ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుందవరం పుష్పరాజు,రాజశేఖర్ నాగరాజు, పెద్దులయ్య సుధాకర్ తదితరులు పాల్గోన్నారు

# ఎపి జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికపెన్షనర్ల ఆర్థిక బకాయిలు కోసం ధర్నా

**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** ఎపి జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయకార్మిక పెన్షనర్ల ఆర్థిక బకాయిలు,సమస్యల పరిష్కారం కోసం కడప కలెక్టరేట్ వద్ద జరిగినర్యాలీ ధర్నాలో మాట్లాడుతున్న రాజంపేట తాలూకా జెఏసి చైర్మన్ యస్.వెంకట రమణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉద్యోగులనుపట్టించుకోకుండా ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు మనుగడకొనసాగించలేవనిపేర్కొన్నారు.న్యాయంగాఉద్యోగులకు చెల్లించాల్సినబకాయిలనువెంటనేఇవ్వాలని,30శాతంమధ్యంతర భృతి ఇవ్వాలని,12వపిఆర్సివిధి విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.




# పార్థివ దేహానికి నివాళులర్పించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వే కోడూరు మేజర్న్యూస్** : నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం చిన్నవరంపోడు గ్రామం జ్ఞానం పల్లి నందు అకస్మాత్తుగా మరణించిన గుడేశా పెంచలయ్య భౌతిక కాయానికి, ముక్కా రుపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ,తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరంవారికుటుంబసభ్యులకు ధైర్యాన్నిస్తూ, తన ప్రగాఢ సంతాపాన్నితెలియజేశారు. కార్యక్రమంలో చిన్న ఓరుంపాడు సర్పంచ్ గద్దె సిద్ధమ్మ తనయడు గద్దె పెంచలయ్య ముక్కా వారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ గుడేశ బలరాం బొమ్ము బాసయ్య బొమ్ము చందు బొమ్ము చరణ్ అడివి రాజశేఖర్, తెలుగు దేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేముల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేముల మేజర్న్యూస్:** వేముల మండలంలోని వి.కొత్తపల్లిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ 11 కెవి పుట్టకొన ఫీడర్ మరమ్మత్తుల కోసం రేపు అనగా బుదవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది అని వేముల మండలం జే ఈ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయబడును అని 11 పుట్టకొన ఫీడర్ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్స్ లకు సప్లై ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా వుండదు అనికావునరైతులువినియోగ దారులు అందుకు సహకరించాలని కోరారు.